జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 31 మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## రోమా ఫ్యాబ్రిక్ వరల్డ్ షో రూమ్ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ మార్చ్ 30 ప్రజా జ్యోతి డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్షిప్‌లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జంపాల్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన రోమా ఫాబ్రిక్ వరల్డ్ షోరూమ్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘన ంగా ప్రారంభి ంచారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, వ్యాపార రంగం అభివృద్ధి చెందడం ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ





# రోడ్డు ప్రమాదాల నివారణే ప్రభుత్వ లక్ష్యం

- డ్రంక్ అండ్ డ్రైవ్‌తో ఏడాదికి 1 లక్ష 50 వేల ప్రాణాలు పోతున్నాయి
- 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యంగా ముందుకు
- పోలీసు యంత్రాంగం కృషి అభినందనీయం
- ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేరుస్తాం
- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి
- -జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా

ాండూర్ మార్చి 30 ప్రజా జ్యోతి :- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీసు శాఖ చేపట్టిన అవగాహన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి గుర్తు చేశారు. తాండూరు మండలం కరన్ కోట్ గ్రామ శివారులోని సిసిఐ సిమెంట్ కర్మాగారం క్వార్టర్స్ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పి స్నేహమేహ్రా, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, స్థానిక సర్పంచ్ రాజకుమార్ ముఖ్య అతిథులుగా ఆజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక కంపెనీ ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చిన్నపాటి నిర్లక్ష్యంతో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి ఏడాదికి లక్ష యాభై వేల విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు నివారించడం కోసం అనేక అవగాహన సదస్సులు నిర్వహించేందుకు

## అలియాబాద్ మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ రూ. 10 కోట్లు



శామీర్ పేట్, మార్చి 30, (ప్రజాజ్యోతి) అలియాబాద్ మున్సిపాలిటీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 10 కోట్లతో బడ్జెట్ అంచనాలు రూపొందించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ కంటం శిరీష కృష్ణా రెడ్డి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ కంటం శిరీష కృష్ణా రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి, ప్రజల కనీస సౌకర్యాల కల్పన, మౌలిక వసతుల మెరుగుకు పురపాలిక ఆదాయ వనరులను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. దశలవారీగా పురపాలిక అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని కోరారు. సుమారు రూ. 10 కోట్ల అంచనాతో రూపొందించిన బడ్జెట్ ను సభ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు.

## వట్టినాగులపల్లి కుటుంబ భూ సమస్యను రాజకీయం చేయొద్దు

సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడి

- ఈ వ్యవహారంలో మంత్రి పొంగులేటి, వారి కుటుంబానికి సంబంధం లేదు
- కేటీఆర్, హరీష్‌రావులు ఒకవైపే విని ఆరోపణలు చేయడం తగదు
- ఈ వ్యవహారం కోర్టులో ఉంది, ఎలాంటి ఆక్రమణలు, కబ్జాలు జరగలేదు
- కోర్టులో కేసు ఉండగా గోడ కట్టడంపై అభ్యంతరం తెలిపాం
- సరిహద్దులను తేల్చితే సమస్య పరిష్కారమవుతుంది
- సరిహద్దు సమస్య తీరితే మళ్లీ కుటుంబాలు ఒక్కటవుతాయి



# భాగ్యనగరంలో గ్లోబల్ గోల్డ్ సిటీ ప్రారంభం

### -ఒకే గొడుగు కింద గనుల నుంచి మార్కెట్ వరకు



**శేరిలింగంపల్లి,మార్చి 30 (ప్రజాజ్యోతి):** మార్కెట్‌లో గోల్డ్ ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి.సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరుతున్నాయి.ఈ తరుణంలో గోల్డ్‌కు కొత్త రెక్కలు తొడుగుతూ బేగంపేట వేదికగా గ్లోబల్ గోల్డ్ సిటీ ఆవిష్కృతమైంది.ఈ సందర్భంగా గోల్డ్‌సిక్కా లిమిటెడ్ చైర్‌పర్సన్ అంబిక బర్మన్ మాట్లాడుతూ... ఈ వినూత్న వేదిక ద్వారా ఆర్థిక వ్యవస్థలో గోల్డ్‌ను మరింత బాధ్యతాయుతమైన,పారదర్శకమైన ఆస్తిగా నిలబెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం వరల్డ్ గోల్డ్ ఇండస్ట్రీ విచ్ఛిన్నమైన సరఫరా వ్యవస్థలు,పాత పద్ధతుల వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు.గనుల తవ్వకాల్లో పారదర్శకత లేకపోవడం, అసమర్థమైన సరఫరా,నిల్వ మౌలిక సదుపాయాలు,డిపాజిటరీలలో పారదర్శకత లోపం, పర్యావరణ,సామాజిక, పాలనా నిబంధనల అమలులో అంతరాలు,బంగారాన్ని అంతర్జాతీయ కరెన్సీగా వినియోగించడంలో ఆటంకాలు ప్రధాన సవాళ్లుగా ఉన్నాయన్నారు. ఈ వ్యవస్థాగత సమస్యలకు గ్లోబల్ గోల్డ్ సిటీ ఒక నిర్మాణాత్మక పరిష్కారాన్ని చూపుతుందన్నారు. ఇది ప్రపంచంలో మొదటిసారి గనుల నుంచి మార్కెట్ వరకు గోల్డ్ సరఫరా వ్యవస్థను పూర్తిగా మార్చివేయనుందని చెప్పారు.సుమారు 15 ట్రిలియన్ డాలర్ల విలువైన గోల్డ్ మార్కెట్‌లో పారదర్శకతను పెంచడం,అంతర్జాతీయ కరెన్సీగా, డిజిటల్ ఆస్తిగా నిలబెట్టడమే దీని ప్రధాన ఉద్దేశమన్నారు.హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న గోల్డ్‌సిక్కా ఈ రంగంలో ఒక కీలక శక్తిగా ఎదిగిందన్నారు.గోల్డ్ ట్రేడింగ్,రిటైల్, ఫిన్‌టెక్ రంగాలలో వినూత్న పరిష్కారాలు కలవన్నారు. గోల్డ్‌ను సామాన్యులకు కూడా సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో గోల్డ్‌సిక్కా గోల్డ్ ఏటీఎం వంటి విప్లవాత్మక పద్ధతులను ప్రవేశపెట్టిందన్నారు.దీని ద్వారా వినియోగదారులు అత్యంత పారదర్శకమైన, సులభమైన పద్ధతిలో భౌతిక బంగారాన్ని కొనుగోలు చేయవచ్చున్నారు.రిటైల్ కస్టమర్లతో పాటు పెద్ద సంస్థల అవసరాలను తీరుస్తూ ఈ కంపెనీ తన కార్యకలాపాలను దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు.ఈ సందర్భంగా గోల్డ్‌సిక్కా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ సయ్యద్ తరుజ్ మాట్లాడుతూ... గనుల నుంచి మార్కెట్ వరకు,భౌతిక రూపం నుంచి డిజిటల్ వరకు, స్థానికం నుంచి ప్రపంచ స్థాయి వరకు అన్ని ప్రక్రియలను ఇది ఒకే గొడుగు కిందకు తీసుకు వస్తుందన్నారు.గ్లోబల్ గోల్డ్ సిటీ గోల్డ్‌ను కేవలం ఒక వస్తువుగా మాత్రమే కాకుండా, ఒక డైనమిక్ గ్లోబల్ కరెన్సీగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. డిజిటల్ లిక్విడిటీని అందుబాటులోకి తీసుకురావడం, ఈఎస్జీ నిబంధనలకు అనుగుణంగా ఉండే పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా భౌతిక, డిజిటల్ ఆర్థిక వ్యవస్థల మధ్య వారధిలా పని చేస్తుందన్నారు.ఇది గోల్డ్‌కు భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా ఒక కొత్త గుర్తింపును అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గోల్డ్‌సిక్కా లిమిటెడ్ చీఫ్ గవర్నెన్స్ ఆఫీసర్ ఈవీవీపీ ప్రతాప్, చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ హఫ్సా తారుజ్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ గోపాల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తారమ్మ దేవాలయంలో ఏప్రిల్ 1న శ్రీ మహాలక్ష్మి యాగం

### -భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలి

### -బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, మార్చి 30 (ప్రజా జ్యోతి) :** లోక కల్యాణం, ప్రజా శ్రేయస్సును కాంక్షిస్తూ, లక్ష్మీ అమ్మవారి తిరు నక్షత్రం సందర్భంగా కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లో ఉన్న చిత్తారమ్మ దేవాలయంలో ఏప్రిల్ 1వ తేదీన భారీ ఎత్తున శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహించనున్నారు. వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఏప్రిల్ 1వ తేదీ, ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు నిరంతరాయంగా యాగం కొనసాగుతుంది. ఈ యాగాన్ని అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి ప్రత్యేకంగా అర్చకులు విచ్చేస్తున్నారు. ఐదు క్వింటాళ్ల పసుపుతో భారీ రాశిని ఏర్పాటు చేసి, దానిపై లక్ష్మీ యంత్రాన్ని ప్రతిష్ఠించి అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత భక్తిశ్రద్ధలతో, భారీ స్థాయిలో ఈ మహాలక్ష్మి యాగాన్ని నిర్వహించేందుకు సంకల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# కార్మిక గొంతుకలపై ఉక్కుపాదం దారుణం!

### - ఖైదీల కంటే హీనమా? అర్ధరాత్రి వేళల్లో ఆశా వర్కర్ల ఇళ్లపై పోలీసుల 'దాడులు'!

### - సిఐటియు ఆధ్వర్యంలో బాలానగర్ లో నిరసనలు




**బాలానగర్, మార్చి 30 (ప్రజా జ్యోతి) :** తమ న్యాయమైన హక్కుల కోసం, కడుపు ఆకలి తీర్చుకోవడం కోసం ప్రశ్నిస్తున్న ఆశా వర్కర్లను, కార్మిక నాయకులను అక్రమంగా నిర్బంధించడం ప్రభుత్వ నిరంకుశత్వానికి పరాకాష్టయని సిఐటియు బాలానగర్ మండల కమిటీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కార్మికులు ప్రభుత్వ మొండి వైఖరిని, పోలీసుల అత్యుత్సాహాన్ని ఖండించారు. ఖైదీల కంటే హీనంగా పోలీసులు కార్మికుల పట్ల ప్రవర్తనే ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అనిత పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఖాకీలను అడ్డం పెట్టుకుని పాలన సాగిస్తోందని మండిపడ్డారు. పోలీసులు దొంగలను పట్టుకున్నట్లుగా, అర్ధరాత్రి వేళల్లో కార్మిక నాయకుల ఇళ్లపైకి వెళ్లడం ఏ రకమైన ప్రజాస్వామ్యమని వారు ప్రశ్నించారు. నిద్రపోతున్న మహిళా వర్కర్ల ఇళ్లకు వెళ్లి చుట్టుపక్కల వారిని విచారిస్తూ భయభ్రాంతులకు గురిచేయడం అత్యంత హేయమైన చర్యయని విమర్శించారు. కార్మికులు అద్దె ఇళ్లలో నివసిస్తున్నారనే కనికరం కూడా లేకుండా పోలీసులు పదేపదే రావడం వల్ల, యజమానులు ఇళ్లను ఖాళీ చేయిస్తున్నారని, దీనికి బాధ్యత ఎవరు వహిస్తారని నిలదీశారు.ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా?: హక్కుల కోసం గళమెత్తడం నేరమా? అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులు, పోలీసు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని, ఇది కేవలం ప్రభుత్వ పతనానికి దారితీస్తుందని వారు హెచ్చరించారు. పోలీసు యంత్రాంగం ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలా మారి సామాన్య కార్మికులను వేధించడం ఆపకపోతే, రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. నిర్బంధాలతో భయపెట్టాలని చూస్తే తిరుగుబాటు తప్పదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనిత, సబియా, భాగ్యలక్ష్మి, రేవతి, సోమలత, విజయలక్ష్మి, పుష్ప,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తుంది

### - టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 30 (ప్రజా జ్యోతి) :** సామాన్య ప్రజల ప్రతి సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా నిన్న బోరబండ శివయ్య బస్తీలో పర్యటించిన ఆయనకు స్థానికులు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలు, అక్కడ చెత్త వేయడం పైన ప్రజలు రమేష్ కి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆయన అప్పుడే రైల్వే ఉన్నతాధికారులకు, మున్సిపల్ అధికారులకు ఆయా సమస్యలను పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడారు. ఈ విషయమై సోమవారం సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ ని వ్యక్తిగతంగా కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. బోరబండ రైల్వే స్టేషన్ పరిధిలోని ఖాళీగా ఉన్న స్థలానికి ప్రహరీ గోడ నిర్మించి రక్షణ కోసం సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని దీంతోపాటు వీధిదీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడినుండి చెత్త డంపింగ్ ను తరలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రైల్వే జిఎం శ్రీ వాస్తవ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ మాట్లాడి తగిన ఏర్పాట్లను చేయాలని అధికారులని ఆదేశించారని బండి రమేష్ పేర్కొన్నారు. అలాగే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి గతంలో బోరబండ రైల్వే స్టేషన్ కు ఆర్టిసి బస్సులు నడిచేవని వీటిని నిలిపియడంతో ప్రస్తుతం ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మళ్ళీ బస్సులను స్టేషన్ వరకు నడపాలని ఆర్టీసీ వారిని విజ్ఞప్తి చేశారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



### - సన్న బియ్యం పంపిణితో ప్రతీ పేదవాడి ఆకలి తీరింది

### - ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, మార్చి 30 (ప్రజా జ్యోతి) :** గత ఏడాది ఉగాది కానుకగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించిన పేదలకు సన్నబియ్యం పంపిణీ పథకం ఏడాది కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలోని వి.శ్రీనివాస్ అనే వికలాంగుని కుటుంబం వారి ఇంటికి డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి, సన్న బియ్యంతో భోజనం వండి వడ్డించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సన్న బియ్యం బువ్వతో సి.ఎం రేవంత్ రెడ్డి తెలంగాణ పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. గత ఏడాది నుండి రేషన్ దొడ్డు బియ్యం స్థానంలో నాణ్యమైన సన్న బియ్యం పంపిణి రేషన్ దుకాణాల ద్వారా నిరంతరాయంగా జరుగుతోందని అన్నారు. రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున సన్నబియ్యం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని అన్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ పేదలకు నాణ్యమైన బియ్యం అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఇంటికి పిలిచి సన్నబియ్యంతో అన్నం వండి అందించిన శ్రీనివాస్, మాధవి దంపతులను వెంకటేష్ గౌడ్ శాలువాతో సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, సి హెచ్. భాస్కర్, పోశెట్టిగౌడ్, ఖాజా, రవీందర్, వివేక్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామ రంగారెడ్డి పుట్టినరోజు వేడుకలు

### - బిజెపి సీనియర్ నాయకురాలు నూకల పద్మా రెడ్డి



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ ఎల్బీనగర్ అసెంబ్లీ మరియు మేడ్చల్ జిల్లా రూరల్ ఇన్చార్జ్ సామ ంరంగారెడ్డి పుట్టిన వేడుకలు ఎల్బీనగర్ బిజెపి ఆఫీస్ లో ఘనంగా నిర్వహించినారు బిజెపి సీనియర్ నాయకురాలు నూకల పద్మా దేవేందర్ రెడ్డి శాలువాతో సత్కరించి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ రంగన్న ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని కోరుతూ ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలుః పాల్గొన్నారు

# వీధి కుక్కల దాడుల నివారణకు చర్యలు తీసుకోండి

### -కాంగ్రెస్ పార్టీ నాయకుడు రంగు ప్రవీణ్ గౌడ్ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం




**శామీర్ పేట్, మార్చి 30,(ప్రజాజ్యోతి)** తూముకుంటలో వీధి కుక్కల దాడులు అధికం అయ్యాయని, వీధి కుక్కల సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రంగు ప్రవీణ్ గౌడ్ సోమవారం కీసర సర్కిల్ -1 డిప్యూటీ కమిషనర్ వసంత ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్-1, శామీర్ పేట్ డివిజన్ 300వార్డు లోని తూముకుంటలో వీధి కుక్కల బెడదతో ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, కాలనీలో చిన్నారులు ఆడుకోలేక పోతున్నారని లేఖలో పేర్కొన్నారు. మహిళలు బయటికి వెళ్లాలంటే భయపడుతున్నారని వివరించారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా మురికి నీటి నిల్వలు లేకుండా చూడాలని, చెత్తను సమయానికి తరలించడంతో పాటు, శానిటేషన్ వర్కర్లు పర్యవేక్షణలో ఉండేలా చూడాలని తెలిపారు. వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పారిశుద్ధ్యం అత్యంత ప్రాధాన్యత కలిగినదని, అధికారులు, మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని లేఖలో తెలిపారు.

# డయాలసిస్ సేవలు పునరుద్ధరణ

### - చైర్‌పర్సన్‌కు రోగుల ఘన సన్మానం





**చేవెళ్ల మార్చి 30(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్న రోగులకు ఊరట లభించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి స్వంతంగా రూ. 50 వేల నిధులు ఖర్చు చేసి వైరింగ్, పైపులైన్ పనులు పూర్తి చేయించి డయాలసిస్ సేవలను తిరిగి ప్రారంభించారు. సేవలు పునరుద్ధరించడంతో ఆనందం వ్యక్తం చేసిన రోగులు చైర్‌పర్సన్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజేంద్ర ప్రసాద్, చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజా ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి నర్సింలు, కృష్ణానాయక్, మాజీ సర్పంచ్ అరుంధతి సాయి రెడ్డి తదితరులను కూడా రోగులు సత్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సమతా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యత అని, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు లియకత్ తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో ఇమ్మిట్రిక్స్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** విదేశీ విద్య, ఉద్యోగాల కోసం ప్రయత్నించేవారికి, వ్యాపారాలు చేసుకొనేవారికి ఇమ్మిట్రిక్స్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ అద్భుత సేవలందిస్తున్నదని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జయేందర్ రెడ్డి అన్నారు. "విద్యార్థులు గుర్తింపు ఉన్న కన్సల్టెన్సీలనే సంప్రదించాలి" ప్రారంభోత్సవం సందర్భంగా ప్రెస్ మీట్ లో జయేందర్ రెడ్డి పలు సూచనలు విదేశీ విద్య, ఉద్యోగాల కోసం ప్రయత్నించేవారికి, వ్యాపారాలు చేసుకొనేవారికి ఇమ్మిట్రిక్స్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ అద్భుత సేవలందిస్తున్నదని ఆ సంస్థ నిర్వాహకులు జయేందర్ రెడ్డి ,నవీన్ అన్నారు. సోమవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని జీవన్ సాయి హాస్పిటల్ ఎదురుగా ఆరోవ బ్రాంచ్ ని స్థాపించిన సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కేవలం 10 లక్షలు లోనే విదేశీ విద్యని అభ్యసించవచ్చని అంతేకాకుండా విదేశాల్లో చదువుకునేటప్పుడు పార్ట్ టైం జాబ్ అకామిడేషన్ ని కూడా మేమే ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. 'జాగ్రత్తగా ప్రణాళిక వేసుకోవాలి" విదేశాల్లో చదువు, ఉద్యోగాల కోసం ప్రయత్నించేవారు చాలా జాగ్రత్తగా ప్రణాళిక వేసుకోవాలని జయేందర్ రెడ్డి సూచించారు. ఎవరెవరినో నమ్మి వీసాల కోసం డబ్బులు ఖర్చు చేసి మోసపోవద్దని, గుర్తింపు ఉన్న కన్సల్టెన్సీలను మాత్రమే సంప్రదించాలన్నారు. బీటెక్ విద్యార్థులు వైయాక్సిస్ కన్సల్టెంట్ ద్వారా శిక్షణ పొందితే భవిష్యత్తులో ఎక్కడకు వెళ్లాలన్నా దగ్గరుండి సహకరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి, హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దేంది శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ వస్తున్నాడంటూ కొత్వాల్ గూడ క్రషర్ వద్ద హంగామా

**-శంషాబాద్ నుండి క్రషర్ కంపెనీ వరకు భారీ పోలీసులు బందోబస్తు**

**భారీ గేట్లు పెట్టి ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్లు మూసివేసిన పోలీసులు**

**- క్రషర్ కంపెనీ వద్దకు వెళుతున్న బిఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు**

**- ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ నాయకుల నినాదాలు మారుమోగిన సర్వీస్ రోడ్డు**

**- పోలీసులు బిఆర్ఎస్ నాయకులు మధ్య తోపులాట ఉద్రిక్తత**

**- బిఆర్ఎస్ నాయకులు బలవంతంగా అదుపులోకి తీసుకొని పిఎస్ కు తరలింపు**





**రాజేంద్రనగర్ మార్చి 30 (ప్రజా జ్యోతి)** కేటీఆర్ కొత్వాల్ గూడా లోని రాఘవ కన్స్ట్రక్షన్స్ క్రషర్ ప్లాంట్ చూసేందుకు వస్తున్నాడని సమాచారం రావడంతో పోలీసులు శంషాబాద్ నుండి వెళ్లే సర్వీస్ రోడ్డు పూర్తిగా బ్లాక్ చేసి భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. క్రషర్ ప్లాంట్ వద్దకు వెళ్లేందుకు శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాదిగా బిఆర్ఎస్ నాయకులు వెళుతుండగా పోలీసులు వారిని కూడా కాలనీ వద్దనే అవుటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ లో భారీ గేట్లు పెట్టి మరి అడ్డుకున్నారు దీనితో పోలీసులకు బిఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట చోటుచేసుకుంది, ప్రభుత్వానికి పోలీసులకు వ్యతిరేకంగా టిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అక్కడ కాసేపు ఉధృతిత పరిస్థితి నెలకొనడంతో పోలీసులు బిఆర్ఎస్ నాయకులను బలవంతంగా అదుపులోకి తీసుకొని డిసిఎంలో ఎక్కించు మరి పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్కు తరలించారు. కాసేపటికే కేటీఆర్ రావడం లేదంటూ గవర్నర్ను కలిసి ఎందుకు వెళ్తున్నారని తెలియడంతో బిఆర్ఎస్ నాయకులు అక్కడి నుంచి వెళ్లిపోయారు అయినా పోలీసులు దాదాపు రెండు గంటల పాటు అక్కడే బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మంచర్ల శ్రీనివాస్, చెక్కల ఎల్లయ్య,బుచ్చిరెడ్డి,కొనమొల శ్రీనివాస్, సతీష్, రాజేందర్, రఘుయాదవ్,వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్, హన్మంతు, గోపాల్, గౌస్ పాషా,చిరంజీవి,మహేష్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

# బిఎంఎల్ ముంజాల్ యూనివర్సిటీ ప్రిన్సిపల్స్ రౌండ్‌టేబుల్ నిర్వహణ

### -ఏఐ యుగంలో విద్య పునఃరూపకల్పనపై దృష్టి



**తశేరిలింగంపల్లి,మార్చి 30 (ప్రజాజ్యోతి):** బిఎంఎల్ ముంజాల్ యూనివర్సిటీ, హీరో గ్రూప్ చొరవగా, తన దేశవ్యాప్త సిరీస్‌లో భాగంగా హైదరాబాద్‌లో ప్రిన్సిపల్స్ రౌండ్‌టేబుల్‌ను నిర్వహించింది. విద్యా స్ఫూర్తిని పునరుద్ధరించడం,ఎఐ,బోధనా పద్ధతులు, ఉద్దేశ్యం ఞ శ్రేయస్సు అనే థీమ్‌తో జరిగిన ఈ సమావేశం,వేగవంతమైన సాంకేతిక పురోగతులు ఎఐ యొక్క పెరుగుతున్న ప్రభావం మధ్య విద్య యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రను ప్రతిబింబించడానికి ఈ చొరవ పాఠశాల నాయకులను ఒకచోట చేర్చింది. ఈ అంతర్గత చర్చలో హైదరాబాద్‌లోని ప్రముఖ పాఠశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు. వారిలో కెనరీ ది స్కూల్‌కు చెందిన,లిడియా క్రిస్టినా,పిఎజిఈ జూనియర్ కాలేజ్‌కు చెందిన అనురాగా రుద్రరాజు,మీతా కుల్కర్ణి, ది ప్రీమియా అకాడమీకి చెందిన తృప్తి రావు, పి. ఓబుల్ రెడ్డి పబ్లిక్ స్కూల్‌కు చెందిన శ్రీమతి కె. వినీత, అలాగే గ్యాంగెస్ వ్యాలీ స్కూల్‌కు చెందిన డా. ఎమ్మడి నవీన్ కుమార్ ఉన్నారు. ఈ రౌండ్‌టేబుల్‌లో ఏఐ అభ్యాసాన్ని ఎలా ప్రభావితం చేస్తోంది, దాని బాధ్యతాయుత వినియోగం అవసరం,మానవ-కేంద్రిత విద్యతో సాంకేతికత మధ్య సమతుల్యతపై దృష్టి సారించబడింది. ఎఐ అభ్యాసాన్ని మార్చుతున్నప్పటికీ,విమర్శనాత్మక ఆలోచన, భావోద్వేగ శ్రేయస్సు,విద్యార్థుల అర్థవంతమైన పాల్గొనికలో విద్యావేత్తల పాత్ర మరింత ప్రాధాన్యాన్ని సంతరించుకుంటుందని పాల్గొనేవారు అభిప్రాయపడ్డారు. ఇక అనుభవాధారిత అభ్యాసం మారుతున్న బోధనా విధానాల అవసరాన్ని కూడా చర్చ స్పష్టంగా హైలైట్ చేసింది, ఇందులో విద్యావేత్తలు మార్గదర్శకులుగా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చొరవపై మాట్లాడుతూ, డాక్టర్ అరిందమ్ బెనర్జీ, డీన్, స్కూల్ ఆఫ్ లిబరల్ స్టడీస్,బిఎం ఎల్ ముంజాల్ యూనివర్సిటీ ఇలా అన్నారు, ఏఐ మనం నేర్చుకునే విధానాన్ని, జ్ఞానంతో నిమగ్నమయ్యే తీరును సమూలంగా మార్చుతోంది. ఈ రౌండ్‌టేబుల్ వేదికలు సాంకేతికతను బాధ్యతాయుతంగా సమన్వయం చేయడంపై అర్థవంతమైన సంభాషణలకు దారితీస్తూ, మానవీయ విలువలు కేంద్రస్థానంలో ఉండేలా చూస్తాయి. సాంకేతికత ఆధారిత భవిష్యత్తు వాస్తవాలతో బోధన ఉద్దేశ్యాన్ని సమన్వయం చేయడంపై దృష్టి సారిస్తూ, విద్యావేత్తల మధ్య సార్థక సంభాషణకు జాతీయ స్థాయి వేదికను నిర్మించాలనే బిఎంయు ప్రయత్నంలో హైదరాబాద్ ఎడిషన్ ఒక ముఖ్య భాగంగా నిలిచింది.

# రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పడాలి

**సొసైటీ పర్సన్ ఇన్చార్జి రవికుమార్**

**సహకార సంఘం సర్వసభ్య సమావేశం**

**వార్షిక నివేదికను చదివి వినిపించిన సీఈవో నాగరాజు**

**దీర్ఘకాలిక రుణాలు చెల్లించని 732 మంది రైతులు**

**చెల్లించకపోతే నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటాం**



**యాచారం, మార్చి 30 (ప్రజాజ్యోతి):** జిల్లాలో నెంబర్ వన్ స్థానంలో ఉండే సహకార సంఘం మూడేళ్లుగా రుణాలు తిరిగి చెల్లించకపోవడంతో సహకార సంఘం వెనుకబడిపోయిందని సొసైటీ పర్సన్ ఇన్చార్జి రవికుమార్ చెప్పారు. పిఎసిఎస్ లో సోమవారం సీఈఓ నాగరాజు ఆధ్వర్యంలో రైతులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీఈవో వార్షిక నివేదికను చదివి వినిపించారు. రవికుమార్ మాట్లాడుతూ.. సహకార సంఘంలో రుణాలు పొందిన రైతులు కనీసం 50 శాతం కడితే కొత్త రుణాలు లభించే అవకాశం ఉందన్నారు. రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సహకార సంఘం అభివృద్ధి పథంలో ఉండేలా సహకరించాలని చెప్పారు. గత 5, 6 ఏళ్లుగా దీర్ఘకాలిక రుణాలు రికవరీ కాకుండా పెండింగ్లో ఉన్నాయని చెప్పారు. 1498 మంది రైతులు దీర్ఘకాలిక రుణాలు పొందారని, స్వల్పకాలిక రుణాలు పొందిన రైతులు 1732 ఉన్నారని చెప్పారు. అయితే 50 శాతం 6 నెలల వడ్డీ చెల్లించి స్వల్పకాలిక రుణాలను రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. ఏడాది వాయిదా దాటితే 7 శాతం నుండి 13 శాతం పెరుగుతుందని చెప్పారు. 732 మంది రైతులు దీర్ఘకాలిక రుణాలు చెల్లించకుండా పెండింగ్లో ఉన్నాయన్నారు. పెండింగ్ దీర్ఘకాలిక రుణాలు చెల్లించని రైతులకు 1964 చట్టం ప్రకారం నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామని చెప్పారు. మాల్ కేంద్రంలో రైతుల సౌకర్యార్థమై 300 గజాల స్థలంలో భవనం నిర్మించి ఎరువులు, విత్తనాలు సరఫరాకై చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మొండి బకాయిలపై వడ్డీ రేట్లు తగ్గిస్తే రైతులు తిరిగి రుణాలు చెల్లించేందుకు ముందుకు వస్తారని ఇలా అవకాశం ఇవ్వడం ద్వారా 100 శాతం రుణాలు చెల్లించే అవకాశం ఉందని పలువురు సర్పంచులు, రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. యూరియా యాప్ ద్వారా కాకుండా నేరుగా ఇవ్వాలని రైతులు అడగగా అలా సాధ్యం కాదని రైతులంతా ఈ యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలని ఏవో రవినాథ్ చెప్పారు. కార్యక్రమంలో జిల్లా బ్రాంచ్ మేనేజర్ మహాలక్ష్మి, సర్పంచులు మస్కు అనిత శరణం, దేరంగుల శంకర్, కేశమోని రాజు, ఉప సర్పంచ్ మంగా కృష్ణ పలువురు రైతులు పాల్గొన్నారు.

# వైద్య చికిత్స కోసం రూ.4 లక్షల ఎల్ ఓ సిలు అందజేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, మార్చి 30 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గణేష్ వైద్య చికిత్స కోసం ఇద్దరు బాధితులకు మొత్తం రూ. 4 లక్షల విలువైన ఎల్ఓసీలు (ఎల్ ఓ సిలు) అందజేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పికెట్ గాంధీనగర్ ప్రాంతానికి చెందిన ఎం. బాబు గారి సతీమణి ఇందిర, సికింద్రాబాద్ నియోజకవర్గం లాలాపేట్ ప్రాంతానికి చెందిన జకారి బాబులు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స కోసం ఎమ్మెల్యేను సంప్రదించారు. దీంతో ఎమ్మెల్యే శ్రీగణేష్ తన కార్యాలయం ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు పంపించారు. ప్రభుత్వం వారి పరిస్థితిని పరిగణలోకి తీసుకొని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఇద్దరికీ రూ. 2 లక్షల చొప్పున మొత్తం రూ. 4 లక్షల విలువైన ఎల్ ఓ సిలను మంజూరు చేసింది. సోమవారం తన కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ ఇందిర, జకారి బాబులకు మంజూరైన ఎల్ ఓ సిలను అందజేశారు. ఈ సందర్భంగా వారు త్వరగా కోలుకుని ఆరోగ్యంగా జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# అసెంబ్లీలో హేట్ స్పీచ్ బిల్లుకు మద్దతు తెలిపిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, మార్చి 30 (ప్రజా జ్యోతి):** తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ -- 2026 బిల్లుపై కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సోమవారం సభలో మాట్లాడారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ కొందరు వ్యక్తులు కులాలు, మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ సమాజంలో చిచ్చు పెడుతున్నారని ఆయన అన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఈ బిల్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న ఘటనలు పెరుగుతున్నాయని, దీనివల్ల కొంతమంది మహిళలు తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశ విదేశాల నుంచి కొందరు వ్యక్తులు డబ్బులు పెట్టుబడి పెట్టి సోషల్ మీడియాలో పేరుప్రఖ్యాతలు సంపాదించాలనే యువతను ప్రోత్సహిస్తూ హేట్ స్పీచ్లు, హేట్ క్రైమ్స్కు ప్రేరేపిస్తున్నారని ఆయన తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడేవారితో పాటు వారిని ప్రేరేపించే వారిపైనా కఠిన శిక్షలు విధించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. వరుసగా ఇలాంటి నేరాలకు పాల్పడే వారికి స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సమాజంలో శాంతి, సామరస్యాన్ని కాపాడేందుకు ఈ బిల్లు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా రంగన్న పుట్టినరోజు వేడుకలు

**- బిజెపి సీనియర్ నాయకులు కిరణ్ రెడ్డి**



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ ఎల్బీనగర్ అసెంబ్లీ మరియు మేడ్చల్ జిల్లా రూరల్ ఇన్చార్జ్ సామరంగారెడ్డి పుట్టిన వేడుకలు ఎల్బీనగర్ బిజెపి ఆఫీస్ లో ఘనంగా నిర్వహించినారు బిజెపి సీనియర్ నాయకులు కిరణ్ రెడ్డి శాలువాతో సత్కరించి అనంతరం కేక్ కట్ చేసి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగన్న ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని కోరుతూ ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు హస్తినాపురం అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ కంది శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల సాధికారతకు కొత్త దిశ... జీఎల్ఆర్ఏ ఇండియా మహత్తర ప్రాజెక్ట్ ప్రారంభం

**కూకట్ పల్లి, మార్చి 30 (ప్రజా జ్యోతి) :** భారతదేశంలో అణగారిన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉన్న జీఎల్ఆర్ఏ ఇండియా మరో ముఖ్యమైన అడుగు ముందుకు వేసింది. 1966లో జీఎల్ఆర్ఏ గ్లోబల్ అనుబంధంగా స్థాపించబడిన ఈ లౌకిక, లాభాపేక్షలేని సంస్థ దేశవ్యాప్తంగా సేవలందిస్తూ విశ్వసనీయ గుర్తింపు పొందింది. దక్షిణ భారతదేశంలో దివ్యాంగుల సామాజిక సమ్మిళితం, సాధికారతను బలోపేతం చేయాలనే లక్ష్యంతో జీఎల్ఆర్ఏ ఇండియా ఒక ప్రత్యేక ప్రాజెక్ట్ను ప్రారంభించింది. ఈ ప్రాజెక్ట్ను జర్మనీ ఫెడరల్ మంత్రిత్వ శాఖ, డి.ఎ.హెచ్.డబ్ల్యూ సహకారంతో అమలు చేస్తున్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం ద్వారా వైకల్యాలున్న మహిళలకు ఆరోగ్య సంరక్షణ, విద్యా అవకాశాలు, సామాజిక భద్రత, జీవనోపాధి మార్గాలు మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించారు. దివ్యాంగుల కోసం మరింత సమ్మిళితమైన, సహాయక వాతావరణం సృష్టించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం. ఈ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు. డాక్టర్ దినేష్ జీఎల్ఆర్ఏ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీ విక్రమ్ దేవ్ రావు (శివానంద ప్రెసిడెంట్), మీరా రావు (శివానంద సెక్రటరీ), డా. అనంత రెడ్డి (శివానంద సీఈఓ) ఇవారితో పాటు ఎన్టీఆర్ డీ కేంద్ర అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ అందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేస ప్రాజెక్ట్ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ విభాగాల భాగస్వామ్యం ఈ కార్యక్రమానికి స్త్రీ–శిశు సంక్షేమ శాఖ నుంచి సిడిపిఓ రేణుక సూపర్వైజర్ జ్యోతి హాజరై తమ మద్దతు తెలిపారు. సమాజానికి శక్తివంతమైన అడుగు ఈ ప్రాజెక్ట్ ద్వారా దివ్యాంగుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే కాకుండా, వారికి సమాన అవకాశాలు కల్పించే దిశగా సమాజాన్ని ముందుకు నడిపించే ప్రయత్నంగా ఇది నిలుస్తోంది. "సమానత్వం -- సాధికారత -- సమ్మిళితం" అనే లక్ష్యంతో జీఎల్ఆర్ఏ ఇండియా తీసుకున్న ఈ అడుగు నిజంగా అభినందనీయం.





# శాతవాహన పబ్లిక్ స్కూల్ ఆస్తి పన్ను బకాయిల చెల్లింపు వన్ టైమ్ సెటిల్మెంట్తో భారీ ఉపశమనం!



**కూకట్ పల్లి, మార్చి 30 (ప్రజా జ్యోతి) :** హెచ్ఎమ్టి శాతవాహన నగర్ పరిధిలోని శాతవాహన పబ్లిక్ స్కూల్కు సంబంధించిన ఆస్తి పన్ను బకాయిల చెల్లింపులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శాతవాహన పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వై. నళిని ద్వారా చెల్లించవలసిన రూ. 32,42,975/- భారీ మొత్తాన్ని, హెచ్ఎమ్టి శాతవాహన నగర్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ కార్యవర్గ సభ్యులు ముందుకు వచ్చి చెల్లించారు. ఈ చెల్లింపు సోమవారం డాకెట్ నెం. 1425, ఆల్విన్ కాలనీ సర్కిల్–51, కేపీజెడ్, సీఎమ్సీ పరిధిలో, డీసీ, ఏఎమ్సీ, టీఐ సమక్షంలో జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓటిఎస్) స్కీమ్ ను వినియోగించుకుని, ఈ బకాయి మొత్తాన్ని చెక్కు రూపంలో చెల్లించడం విశేషం. ఈ చర్యతో స్కూల్పై ఉన్న పన్ను భారం తొలగి, భవిష్యత్ కార్యకలాపాలకు మార్గం సుగమమైంది. సొసైటీ సభ్యుల సహకారం, సమన్వయం మరోసారి ఆదర్శంగా నిలిచింది. సామూహిక బాధ్యత -- సమయానికి చెల్లింపు -- సంస్థకు నూతన ఊపిరి తెచ్చింది.

## శాతవాహన పబ్లిక్ స్కూల్ ఆస్తి పన్ను బకాయిల చెల్లింపు

### వన్ టైమ్ సెటిల్‌మెంట్‌తో భారీ ఉపశమనం!



**కూకట్ పల్లి, మార్చి 30 (ప్రజా జ్యోతి) :** హెచ్ఎమ్‌టి శాతవాహన నగర్ పరిధిలోని శాతవాహన పబ్లిక్ స్కూల్‌కు సంబంధించిన ఆస్తి పన్ను బకాయిల చెల్లింపులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శాతవాహన పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వై. నళిని ద్వారా చెల్లించవలసిన రూ. 32,42,975/- భారీ మొత్తాన్ని, హెచ్ఎమ్‌టి శాతవాహన నగర్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ కార్యవర్గ సభ్యులు ముందుకు వచ్చి చెల్లించారు. ఈ చెల్లింపు సోమవారం డాకెట్ నెం. 1425, ఆల్విన్ కాలనీ సర్కిల్-51, కేపీజెడ్, సీఎమ్‌సీ పరిధిలో, డీసీ, ఏఎమ్‌సీ, టీఐ సమక్షంలో జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) స్కీమ్ ను వినియోగించుకుని, ఈ బకాయి మొత్తాన్ని చెక్కు రూపంలో చెల్లించడం విశేషం. ఈ చర్యతో స్కూల్‌పై ఉన్న పన్ను భారం తొలగి, భవిష్యత్ కార్యకలాపాలకు మార్గం సుగమమైంది. సొసైటీ సభ్యుల సహకారం, సమన్వయం మరోసారి ఆదర్శంగా నిలిచింది. సామూహిక బాధ్యత -- సమయానికి చెల్లింపు -- సంస్థకు నూతన ఊపిరి తెచ్చింది.

## వెస్ట్ వెంకటాపురంలో విషాదం -- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గణేష్ గౌడ్ మృతి



**అల్వాల్ మార్చ్ 30 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం:ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జి. గణేష్ గౌడ్ గారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు కన్నుమూశారు. ఆయన మరణ వార్త స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పార్టీ కార్యకర్తలు, అభిమానులు గణేష్ గౌడ్ గారి మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్ గారు గణేష్ గౌడ్ గారి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ గణేష్ గౌడ్ గారు పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో సతీష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొని గణేష్ గౌడ్ గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రోమా ఫ్యాబ్రిక్ వరల్డ్ షో రూమ్ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ మార్చ్ 30 ప్రజా జ్యోతి**



డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్‌షిప్‌లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జంపాల్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన రోమా ఫాబ్రిక్ వరల్డ్ షోరూమ్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభి ంచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, వ్యాపార రంగం అభివృద్ధి చెందడం ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భం గాయాజమాన్యాన్ని ఎమ్మెల్యే గారు అభినందించి, వారి వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం

### -పాఠశాల బాలికలకు టీకాలు... గర్భాశయ క్యాన్సర్ నివారణపై అవగాహన



**అల్వాల్ మార్చ్30 (ప్రజా జ్యోతి)** అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పి హెచ్ సి )లో హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్‌తో పాటు లింగారెడ్డి, సాజిద్, పోచయ్య, మహేష్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలకు చెందిన బాలికలకు హెచ్‌పీవీ టీకాలు అందజేశారు. చిన్న వయస్సులోనే ఈ టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వైద్యులు తెలిపారు. పాఠశాల విద్యార్థినుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై దృష్టి పెట్టడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేపడుతున్న టీకా కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ముఖ్యంగా బాలికల ఆరోగ్య పరిరక్షణలో హెచ్‌పీవీ టీకా కీలకమని, తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు లేకుండా తమ పిల్లలకు టీకాలు వేయించాలని సూచించారు. డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, హెచ్‌పీవీ వైరస్ కారణంగా వచ్చే గర్భాశయ క్యాన్సర్‌ను ముందుగానే నివారించేందుకు ఈ టీకా అత్యంత ప్రభావవంతమని తెలిపారు. బాలికలు సరైన వయస్సులో టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరారు. విద్యార్థినుల ఆరోగ్య రక్షణకు ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ నూతన కార్యవర్గం

### - రెండవసారి అధ్యక్షులుగా అంబటి మధుమోహన్ కృష్ణ.



**శేరిలింగంపల్లి, మార్చ్ 30 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ 9వ వార్షిక సర్వసభ్య సమావేశం,ఎన్నికలు 29-03-2026వ తేదీ జరిగాయి. నూతనంగా ఎన్నికైన కమిటీలో ఛాంబర్ కు రెండవసారి అధ్యక్షులుగా డిస్ట్రిబ్యూటర్ సెక్టార్ నుంచి అంబటి మధుమోహన్ కృష్ణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వీస్ విజయ్ వర్మ పాకలపాటి ,ఎ. లోహిత్ కుమార్, సి హెచ్. లక్ష్మీ నరసింహం, కార్యదర్శిగా జె. వి. మోహన్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా పి. డి. ఆర్. ప్రసాద్ రెడ్డి, ఆర్. వి. యన్. వరప్రసాద్, యన్. యస్. మూర్తి, కోశాధికారిగా కె. రవీంద్రనాథ్ ఠాగూర్ బాబు,ఈ సీ మెంబర్స్ గా యం. శ్రీనాథరావు, పి. రమణారెడ్డి, ఉప్పాల వెంకట్రావు,డి. ప్రభాకర్ రావు,సి హెచ్. ఆర్. జె. రామచంద్ర రావు,యం. ఎస్. చౌదరి,పి. వి. రమణ మూర్తి, అనగాని శ్రీనివాసరావు, బాందేపురపు మూర్తి, డి. రాజేశ్వర రావు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులు అంబటి మధుమోహన్ కృష్ణ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్ర పరిశ్రమ ఆశించినంత అభివృద్ధి చెందకపోవడానికి కారణాలు పరిశీలించామని, వాటన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషిచేస్తామని, విజనరి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదర్శంగా మా ప్రతి ఆలోచన, ప్రతి అడుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి పాటుపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రపంచ సినిమాకు ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ హబ్ లా మారనుందని,ఈ నేపథ్యంలో ఇక్కడ సాంకేతిక నిపుణులు,సినీ వర్కర్స్ కి అనూహ్యమైన భవిష్యత్ ఉందని,ఈ అవకాశాలని స్థానిక యువత అందిపుచ్చుకోవాలని ప్రధాన కార్యదర్శి జే వీ మోహన్ గౌడ్, ఉపాధ్యక్షులు వీస్ విజయ్ వర్మ పాకలపాటి పిలుపునిచ్చారు.

# ఆత్మీయుల సమక్షంలో అంజిబాబు జన్మదిన వేడుకలు

### -శుభాకాంక్షలు తెలిపిన ఆచార్యులు, అధ్యాపకులు, మిత్రులు



**కూకట్ పల్లి, మార్చి 30 (ప్రజా జ్యోతి) :** సీనియర్ జర్నలిస్టు అంజిబాబు నాగుల జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు వర్సిటీలో జర్నలిజంలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న ఆయనకు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా మిత్రులు, ఆత్మీయులు అంజిబాబుతో కేకు కట్ చేయించి వేడుక జరిపారు. నిండునూరేళ్లు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని కోరుకుంటూ అభినందించారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, జానపద విభాగం డీన్ విజయ్ పాల్, జర్నలిజం అధ్యాపకులు డా. షేక్ హసీనా, షేక్ షమీర్, గోపాల్ ఇతర పెద్దలను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు అందుకున్నారు.

**శుభాకాంక్షల వెల్లువ**

అందరితోనూ ఆత్మీయంగా, కలివిడిగా ఉండే అంజిబాబుకు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువలా వచ్చాయి. "స్నేహశీలి, అనుబంధం ఆత్మీయతలు కలగలసిన స్వచ్ఛమైన ప్రేమ ఆప్యాయతలు పంచే నిత్యసంతోషి సోదరుడు అంజిబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆ దేవుని ఆశీస్సులు నిత్యం నీపై ఉండాలని,నీ చదువులో, వృత్తిలో, పని పాటల్లో విజయాలను ఆస్వాదిస్తూ అనేక పుట్టినరోజులు సుఖసంతోషాలతో జరుపుకోవాలని, మీ కుటుంబం ఫలించి విస్తరించాలని, దేవుని కృప నిండుగా మీకు ఉండాలని ఆశిస్తున్నా.." అంటూ న్యాయవాది, జర్నలిస్టు మిత్రుడు కొండూరి కోటిబాబు, "హ్యాపీ బర్త్డే అంజిబాబు ఎంసిజె అన్నయ్య" అంటూ లవన్‌కుమార్, "మెనీ మోర్ హ్యాపీ రిటర్న్స్ అఫ్ ది డే అంజిబాబు అంటూ జర్నలిజం మిత్రురాలు వై. నదియా,"మంచోడు, మృధు స్వభావి, సెల్ఫీ స్టార్ అంజిబాబు బ్రదర్ కు హ్యాపీ పుట్టినరోజు శుభాకాంక్షలు" అంటూ తెలుగుప్రభ డిప్యూటీ చీఫ్ రిపోర్టర్ ప్రశాంత్, అలాగే.. స్నేహ శీలి.. స్వచ్ఛమైన మనసు.. మనిషి అయిన అంజిబాబుకు హృదయ పూర్వక జన్మ దిన శుభాకాంక్షలు అంటూ ఇతర మిత్రులు,ఈనాడు,ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణకు చెందిన కొందరు జర్నలిస్టు మిత్రులు అంజిబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మిత్రుడు, వివేకానంద్ నగర్‌లోని ఏరువాక టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు అనిల్ అంజిబాబుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**మీ ప్రేమాభిమానాలకు హృదయపూర్వక ధన్యవాదాలు**

నా పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. నాపై మీరు చూపే ప్రేమాభిమానాలకు సదా కృతజ్ఞుడిని, మీ ఆశీస్సులు, దీవెనలు, నాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను.. అంటూ జర్నలిస్టు అంజిబాబు నాగుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్య పరిరక్షణ

- మండల వ్యవసాయ అధికారి రవినాథ్
- ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన శిక్షణ



**యాచారం, మార్చి 30 (ప్రజాజ్యోతి):** నేల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలోనూ తద్వారా రైతులు తాము పండించిన ఉత్పత్తులకు ఆదాయాన్ని పెంపొందించేలా ప్రకృతి వ్యవసాయం దోహదపడుతుందని వ్యవసాయ అధికారులు చెప్పారు. సోమవారం గడ్డ మల్లయ్యగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఆసక్తి గల రైతులకు ఎన్నికైన రైతులకు అవగాహన శిక్షణ నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి రవినాథ్ ఇతర అధికారులు శిక్షణ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయంలో సేంద్రియ ఎరువుల ప్రాధాన్యతను వ్యవసాయ అధికారులు వివరించారు. ఎరువులను క్రమం తప్పకుండా వాడడం వల్ల దీర్ఘకాలంలో పంటల దిగుబడిలో నాణ్యత పెరుగుతుందన్నారు. మట్టి నమూనాల సేకరణ, పరీక్ష ఫలితాలపై వివరణ, విత్తనాల ఎంపిక, ప్రకృతి వ్యవసాయంలో వాడే సేంద్రీయ ఎరువులు భీజామృతం, జీవామృతం, బ్రహ్మాస్త్రం, దశపర్ణి కషాయం తయారీ విధానంపై అవగాహన కల్పించడంతోపాటు పంటమార్పిడి పద్ధతులు, ప్రకృతి వ్యవసాయ విధానాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఎన్నికైన ప్రకృతి వ్యవసాయ రైతులకు బ్యాగ్, క్యాప్, పెన్నులు నోటు పుస్తకాలు గుర్తింపు కార్డులు, రైతు దర్శనీలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అచ్చన మంగా జంగయ్య, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల్ లో లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల వివాదం

## -ప్రిన్సిపాల్ మీడియా సమావేశం



**ఉప్పల్ మార్చ్ 30 ప్రజా జ్యోతి** ఉప్పల్‌లోని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మూడో సంవత్సరం డేటా సైన్స్ చదువుతున్న విద్యార్థిని తిరునాయనపై వేధింపుల ఆరోపణల నేపథ్యంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది మీడియా సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థిని తల్లిదండ్రులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని స్పష్టం చేశారుసంబంధిత విద్యార్థిని ఇర్రెగ్యులర్ స్టూడెంట్, అవసరమైన హాజరు (అటెండెన్స్) లేకపోవడంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) నిబంధనల ప్రకారం పరీక్షలకు అనుమతి ఇవ్వలేమని తెలిపాము ఈ విషయాన్ని విద్యార్థిని, ఆమె తల్లికి ముందుగానే తెలియజేసినప్పటికీ ఇప్పుడు తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు మొదటి సంవత్సరంలో హెల్త్ సమస్యల కారణంగా డాక్టర్ సర్టిఫికెట్ సమర్పించడంతో సడలింపు ఇచ్చినట్లు రెండో సంవత్సరంలో కూడా ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యాయని వెల్లడించారు.కళాశాలలో విద్యార్థుల సంక్షేమం, భవిష్యత్తు దృష్ట్యా నిర్ణయాలు తీసుకుంటామని, ఆరోపణలపై ఇప్పటికే కాలేజీ కమిటీ ద్వారా విచారణ కూడా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు ప్రస్తుతం కూడా విద్యార్థిని భవిష్యత్తు పట్ల తమకు శ్రద్ధ ఉందని పేర్కొన్నారు అదేవిధంగా కొందరు రాజకీయ నాయకులతో కలిసి కాలేజీ ప్రాంగణంలోకి వచ్చి సిబ్బందిని దూషించారని ఆరోపిస్తూ, ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ప్రెస్ క్లబ్ భవనంలో నూతనంగా ఏర్పడిన ఉప్పల్ మీడియా క్లబ్ కు భాగస్వామ్యం కల్పించాలి

- ఉప్పల్ జోనల్ కమిషనర్, మండల తాసిల్దార్, ఏసీబీ లకు వినతి పత్రాలు అందజేసిన క్లబ్ సభ్యులు
- ఉప్పల్ మీడియా ప్రెస్ క్లబ్(పి డఈ) ప్రతినిధుల విజ్ఞప్తి



**ఉప్పల్ మార్చి 30 ప్రజా జ్యోతి** ప్రెస్ క్లబ్ భవనం లో తమకు భాగస్వామ్యం కల్పించాలని లేదా స్వాధీనం చేసుకోవాలని కోరుతూ ఉప్పల్ ప్రెస్ క్లబ్(పి డఈ ): మీడియా క్లబ్ ప్రతినిధులుసోమవారం ఉప్పల్ జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఎమ్మార్వో, ఏసీపీ, ఉప్పల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు వినతి పత్రాలు అందజేశారు. ఉప్పల్ మెయిన్ రోడ్డు పక్కన ఉన్న మున్సిపాలిటీకి చెందిన స్థలంలో సుమారు పదేళ్ల క్రితం ఉప్పల్ ప్రాంతంలో పని చేసే జర్నలిస్టులమంతా కలిసి ఉమ్మడిగా ప్రెస్ క్లబ్‌ను నిర్మించుకున్నాము. ఇటీవల ఆ ప్రెస్ క్లబ్ మూడు కమిటీ(క్లబ్)లుగా చీలింది. కానీ, పది మంది సభ్యులు కూడా లేని ఒక కమిటీ వారు దౌర్జన్యంగా క్లబ్‌కు సంబంధించిన తాళాలతో భవనాన్ని సైతం ఆక్రమించుకొని ఉన్నారు.ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న సుమారు 85 మంది సభ్యులున్న మమ్మల్ని ప్రెస్ క్లబ్‌లోకి రానివ్వడం లేదని, తాళాలు కూడా ఇవ్వడం లేదని,మున్సిపాలిటీకి సంబంధించిన స్థలంలో ఉమ్మడిగా నిర్మించుకున్న ప్రెస్ క్లబ్ భవనంలోకి మీడియాలో పని చేస్తున్న అందరూ వెళ్లెలా అవకాశం కల్పించాలని,ఇదే ప్రెస్ క్లబ్‌లో సభలు, సమావేశాలు మేము సైతం నిర్వహించుకునేందుకు తాళాలు ఇప్పించాలని నూతనంగా ఏర్పాటైన ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ సభ్యులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. పక్షంలో ప్రెస్ క్లబ్ ఆక్రమించుకొని ఉన్న మున్సిపాలిటీ స్థలాన్ని, భవనాన్ని మున్సిపాలిటీ వారే స్వాధీనం చేసుకోవాల్సిందిగా చర్యలకు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సూర్యప్రభ వాహనం పై ఊరేగిన శ్రీ సీతా రామచంద్రస్వామి

**శామీర్ పేట్, మార్చి 30,(ప్రజాజ్యోతి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, కీసర సర్కిల్ పరిధిలోని శామీర్ పేట డివిజన్ దేవరయాంజాల్ లో శ్రీ సీతా రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవం సందర్భంగా సోమవారం సూర్యప్రభ వాహనంపై స్వామివారిని గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్దఎత్తున హారతులు పట్టారు. అనంతరం 1983 నవంబర్ 20న బ్రిటన్ మహారాణి రెండవ ఎలిజిబెత్ దేవాలయాన్ని సందర్శించిన ఫోటోను మోటి నరసింహ కుమారుడు మోటే సురేష్ దేవస్థానానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, ఆలయ ఈవో వీరేశం, అర్చకులు కందాల సీతారామాచార్యులు, దేవస్థానం మాజీ చైర్మన్ లు లక్ష్మీనారాయణ, పన్నాల సుధాకర్ రెడ్డి దాసరి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్ ముదిరాజ్, మున్సిపల్ బిజెపి మాజీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, మాజీ ధర్మకర్త ఎల్లంకి, భక్తులు శశిధర్ రెడ్డి కట్ట, పన్నాల వీరారెడ్డి, యాదగిరి, రామారావు, బర్ల అనంతరెడ్డి, జగ్గారెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# సరస్వతి కాలనీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఎక్సైజ్ కార్యాలయానికి కేటాయించడంపై కాలనీ వాసుల నిరసన



**ఉప్పల్ మార్చి 30 ప్రజా జ్యోతి** ఉప్పల్: సరస్వతి కాలనీ (వార్డు నెం. 10)లో దశాబ్దాలుగా కాలనీ నివాసితుల సామాజిక సాంస్కృతిక కార్యక్రమాల కోసం వినియోగిస్తున్న కమ్యూనిటీ హాల్ భవనాన్ని (ప్లాట్ నెం. 103), జీహెచ్ఎంసీ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఎక్సైజ్ శాఖకు కేటాయించడంపై కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్టర్ నెం. 1157/1985) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ లేఅవుట్ నిబంధనల ఉల్లంఘన 1979 నాటి అప్రూవ్డ్ లేఅవుట్ ప్రకారం ప్లాట్ నెం. 103ను కేవలం "పార్క్ లేదా కమ్యూనిటీ హాల్" అవసరాల కోసమే కేటాయించారు. నివాస ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం కేటాయించిన బహిరంగ స్థలాలను లేదా భవనాలను ప్రభుత్వ కార్యాలయాలకు మార్చడం చట్ట విరుద్ధం. గత 45 ఏళ్లుగా కాలనీ వాసులే తమ సొంత నిధులతో మరియు శ్రమతో దీనిని కాపాడుకుంటున్నారు.ప్రజా నిధుల దుర్వినియోగం: గతంలో ప్రజల కోసం కేటాయించిన కార్పొరేటర్ నిధులతో నిర్మించిన ఈ భవనంపై కాలనీ వాసులకే పూర్తి హక్కు ఉంటుంది. దీనికి సంబంధించిన విద్యుత్ బిల్లులు కూడా అసోసియేషన్ పేరు మీదనే చెల్లిస్తున్నాము. కాలనీ వాసుల ఆందోళన: నివాసాల మధ్య ఎక్సైజ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం వల్ల కాలనీ ప్రశాంతత దెబ్బతినడమే కాకుండా, సామాన్య ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయి. ఇప్పటికే ఎక్సైజ్ శాఖ వారు భవనంపై బోర్డు తగిలించి అక్రమంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు."ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన స్థలాన్ని ప్రభుత్వ కార్యాలయంగా మార్చడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ జారీ చేసిన ఈ అక్రమ కేటాయింపు ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలి. లేని పక్షంలో కాలనీ వాసులందరం కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాము" అని అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు.

# కులం పేరుతో దూషించిన వారిని శిక్షించాలి

## -సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**శామీర్ పేట్, మార్చి 30,(ప్రజాజ్యోతి)** శ్రీరామనవమి రోజున దళిత మహిళలను కులం పేరుతో దూషించిన వారిని వెంటనే శిక్షించాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, దళితుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కె. ఏసురత్నం లు డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా మూడుచింతల పల్లి మున్సిపాలిటీలోని ఆద్రాస్ పల్లి లో శ్రీరామ నవమి రోజున దళిత మహిళలు దేవాలయం వద్ద కొబ్బరికాయలు కొడుతుంటే, కులం తక్కువ వారు కొబ్బరికాయలు కొట్టవద్దని కొందరు కులం పేరుతో దూషించిన సంఘటన ను తెలుసుకున్న ఆయన సోమవారం ఆద్రాస్ పల్లి లో దళిత హక్కుల పోరాట సమితి నాయకులతో కలిసి దళితులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలువురు దళితులు మాట్లాడుతూ తాము అందరితో సమానంగా, ప్రతీ ఆలయాలకు చందాలు సమర్పిస్తున్నామని, మమ్మల్ని రెచ్చగొట్టి అవమాన పరుస్తూ, మా ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తున్నారని వాపోయారు. ఇట్టి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. దళితుల న్యాయ పోరాటానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు దొరవి బాబు, సిపిఐ మండల కార్యదర్శి నరేంద్ర ప్రసాద్, తప్పెట్ల రాములు గౌడ్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహారెడ్డి, స్థానిక నాయకులు మాజీ ఉపసర్పంచ్ జాంగిర్, గ్యార చంద్రయ్య, రాములు,బాలయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ సైనిక్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్‌గా బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు -- ఘన సన్మానం

### మోయి సుజాత ఆధ్వర్యంలో మాజీ సైనికుల అభినందనలు



**అల్వాల్ మార్చ్ 30 (ప్రజా జ్యోతి )**అల్వాల్ మేయి సుజాత గారి ఆధ్వర్యంలో తెలంగాణ సైనిక్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్‌గా ఇటీవల నియమితులైన బ్రిగేడియర్ ఎన్. ఆర్. బాబు గారిని మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందించారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు మరియు ప్రముఖ సభ్యులు కలిసి ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. బ్రిగేడియర్ ఎన్. ఆర్. బాబు గారి సేవలను కొనియాడుతూ, దేశానికి ఆయన అందించిన విశిష్ట సేవలను సభ్యులు గుర్తుచేశారు. ఆయన కొత్త బాధ్యతల్లో కూడా మాజీ సైనికుల సంక్షేమానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు బ్రిగేడియర్ గారికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## బార్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం



**చేవెళ్ల మార్చి 30(ప్రజా జ్యోతి):**జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం నూతన అధ్యక్షుడు పాటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తులు బార్--బెంచ్ సమన్వయం ప్రాధాన్యతను వివరించారు. జిల్లా అదనపు న్యాయమూర్తి బృంగి శ్రీనివాసులు, సీనియర్ సివిల్ న్యాయమూర్తి దశరథ రామయ్య, జూనియర్ సివిల్ న్యాయమూర్తి విజయకుమార్ ఉపాధ్యాయ మాట్లాడుతూ.. కక్షిదారులకు సత్వర, నిష్పక్షపాత న్యాయం అందించాలంటే బార్ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెంపొందేలా కృషి చేయాలని తెలిపారు. సీనియర్ న్యాయవాది రాంరెడ్డి మాట్లాడుతూ.. చేవెళ్ల కోర్టు అభివృద్ధి ప్రస్థానాన్ని గుర్తుచేశారు. మున్సిఫ్ కోర్టుగా ప్రారంభమైన ఈ కోర్టు ప్రస్తుతం జిల్లా కోర్టుగా విస్తరించడం ప్రాంత అభివృద్ధికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా నూతన, గత పాలకవర్గాలను న్యాయవాదులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్లు ఎన్. చంద్రశేఖర్, ఎన్. మాధురి, జనరల్ సెక్రటరీ పి. మల్లేష్ యాదవ్, జాయింట్ సెక్రటరీ ఈ. రవీందర్ రెడ్డి, ట్రెజరర్ ఈ. జనార్దన్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ ఏ. ప్రభాకర్ రెడ్డి, లైబ్రేరియన్ టి. మహేష్, లేడీ రిప్రెజెంటేటివ్ ఈ. కవితతో పాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎమ్. మహేష్, కె. సుదర్శన్, బి. ఆనంద్, సి. ప్రవీణ్ రెడ్డి, కె. ప్రవీణ, బి. మనీషా రెడ్డి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## శాసనమండలి నుంచి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలను బయటకి తీసుకువచ్చిన మార్షల్స్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 30(ప్రజా జ్యోతి )**మార్షల్స్ కి బిఆర్ఎస్ సభ్యులకు మధ్య వాగ్వాదం. మీడియా పాయింట్ కు వెళ్తున్న ఎమ్మెల్సీలను అడ్డుకున్న మార్షల్స్. అసెంబ్లీ ప్రాంగణం నుంచి పోలీస్ వ్యాన్ లో బలవంతంగా ఎమ్మెల్సీలను ఎక్కించుకొని తెలంగాణ భవన్ తీసుకెల్తున్న పోలీసులు.

# ఉప్పల్ ప్రాతంలో సృజనతోనే మార్పు మొదలైంది

### ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్ మార్చి 30 ప్రజా జ్యోతి** ఉప్పల్ ప్రాంతంలో కీశే. రఘునందన్ రెడ్డి సృజన స్కూల్ ఏర్పాటుతో సరికొత్త మార్పు మొదలైందని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి వర్గాల పిల్లలకు సైతం ఇంగ్లీషు మీడియంతో కూడిన ప్రైవేటు విద్యను అందించిన ఘతన కూడా వారికే దక్కుతుందన్నారు. ఉప్పల్‌లోని శిల్పారామంలో సృజన హైస్కూల్ వార్షి కోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రజితాపరమేశ్వర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు. విద్యను ఒక వ్యాపారంగా కాకుండా ఈ ప్రాంతంలో రఘునందన్‌రెడ్డి గారు ఒక చారిటీగా సృజన స్కూల్‌ను నడిపించారని ఈ సందర్భంగా రజితపరమేశ్వర్‌రెడ్డి గుర్తు చేశారు. వారి కుటుంబ సభ్యులు అదే స్ఫూర్తితో నడిపించాలని కోరారు.

**క్రమశిక్షణే పునాది - విద్యే ఆయుధం...**

సృజన స్కూల్ వార్షికోత్సవం లోలిఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పిలుపు మత్తు వదలండి - మైదానానికి రండి.. మత్తు వదలండి - చదువుతో సత్తా చాటండి అనే నినాదం కేవలం ఒక మాట కాదు, అది రేపటి తరానికి ప్రాణవాయువు కావాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. సృజన పాఠశాల వార్షికోత్సవంలో రజిత రెడ్డి మాట్లాడిన మాటలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను ఆలోచింపజేశాయి. సెల్ ఒక ఆధునిక నరకం అని ?నేటి కాలంలో పిల్లలు సెల్ ఫోన్లకు బానిసలవుతుండటం పై రజిత పరమేశ్వర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేస్తూ, సెల్ అంటేనే నరకం అని అభివర్ణిస్తూ, పిల్లలకు మొబైల్ ఇచ్చే సంస్కృతిని తల్లిదండ్రులు మానుకోవాలని సూచించారు. ఇంట్లో టీవీ ప్రభావం వల్ల కూడా సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతోందని రజిత పరమేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. మొక్కై వంగనిది మానై వంగునా అనే సామెతను గుర్తు చేస్తూ, చిన్నప్పటి నుండే పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించాలని రజిత పరమేశ్వర్ రెడ్డి కోరారు. కేవలం ఫీజులు కట్టడమే కాకుండా, పిల్లలతో సమయం గడపాలని, వారి స్నేహాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ?ఉపాధ్యాయుడు కొట్టగానే ఫిర్యాదు చేసే ధోరణి మారాలని, క్రమశిక్షణ కోసం బెత్తం పట్టడంలో తప్పు లేదని అభిప్రాయపడ్డారు. తన చిన్నతనంలో ఉపాధ్యాయుడు కొట్టిన సంఘటనను గుర్తు చేసుకుంటూ, ఆ క్రమశిక్షణే తనను ఈ స్థాయిలో నిలబెట్టిందని తెలిపారు. ? పాఠశాలలను దేవాలయాలుగా భావించి, అంకితభావంతో చదివితేనే ఉన్నత భవిష్యత్తు సాధ్యమవుతుందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పని చేసినప్పుడే విద్యార్థి దశలో మార్పు వచ్చి మంచి సమాజం నిర్మితమవుతుందని రజిత పరమేశ్వర్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ శ్రీలత రెడ్డి , మేనేజింగ్ డైరెక్టర్ దినేష్‌రెడ్డి వైస్ చైర్మన్ సుజీత్ రెడ్డి , అకాడమిక్ డైరెక్టర్ అలేఖ్య రెడ్డి ప్రిన్సిపల్ ప్రతిభ టీచర్స్, స్థానిక నాయకులు లింగంపల్లి రామకృష్ణ తుమ్మల దేవి రెడ్డి అల్వాల్ భాస్కర్ అలుగు అనిల్, విజయ్ కుమార్, రాజు, ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రామ్ రెడ్డి నగర్, వెంకటరెడ్డి నగర్ కాలనీల సమస్యలపై జలమండలి జి.ఎం.తో బిజెపి నాయకులు గడ్డం సాయి కిరణ్ భేటీ

### -ఎంపీ ఈటల రాజేందర్ తో ఫోన్లో మాట్లాడించిన సాయి కిరణ్

### -10-15 రోజుల్లో సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన జలమండలి అధికారులు




**ఉప్పల్ మార్చి 30 ప్రజా జ్యోతి** రామ్ రెడ్డి నగర్, వెంకటరెడ్డి నగర్ మరియు వాసవి నగర్ కాలనీలలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఈరోజు బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సాయి కిరణ్ గారి ఆధ్వర్యంలో జలమండలి (ఎవీబొూదీ) జనరల్ మేనేజర్ (+వీ) గారిని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డం సాయి కిరణ్ గారు మాట్లాడుతూ.. కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, తాగునీరు తక్కువ ఒత్తిడితో (ౕాశీష ౕాతీవంంబతీవ) సరఫరా అవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా, తాగునీటిలో మురుగునీరు కలుస్తుండటం (ఔఖవతీ ౕాశీశ్రీశ్రీబ్ఱశీఅ) వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపీ ఈటల రాజేందర్ చొరవ:చర్చల సందర్భంగా గడ్డం సాయి కిరణ్ స్వయంగా గౌరవ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఫోన్ చేసి, ప్రస్తుత పరిస్థితులను వివరించారు. అనంతరం ఎంపీ జలమండలి జి. ఎం. తో నేరుగా మాట్లాడి, కాలనీ వాసుల ఇబ్బందులను వెంటనే తొలగించాలని ఆదేశించారు. అధికారుల హామీఎంపీ ఆదేశాలు మరియు సాయి కిరణ్ గారి వినతిపై జి. ఎం. సానుకూలంగా స్పందించారు. రాబోయే 10 నుండి 15 రోజుల్లో పైన పేర్కొన్న అన్ని సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తగిన పరిష్కార చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యంగా లో-ప్రెజర్ సమస్యను పరిష్కరించి, కాలుష్య రహిత నీటిని అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శ్రీనివాస్ చారి, సత్యనారాయణ, గడ్డం వెంకట్, సాయి నాగరాజు, దారం వెంకటేష్, నందు కాంతి శివ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.”

# ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్

### - బండారి లక్ష్మారెడ్డి నామకరణం చేయడం తో హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ మార్చ్ 30 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన “ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్”కు“శ్రీ బండారి రాజిరెడ్డి కారిడార్”గా నామకరణం చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జి. ఓ. ఎం. ఎస్. నెం. 104కు సంబంధించి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా సంబంధిత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మా అన్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సేవలను స్మరించుకుంటూ ఈ నామకరణం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన ముందడుగని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం సహకారం అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఇదే విధంగా ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. మా కుటుంబానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీతో 50 సంవత్సరాల అనుబంధం ఉంది. మా తల్లి మల్లాపూర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ తరపున వార్డ్ మెంబర్‌గా గెలిచి ప్రజలకు సేవలందించారు. మా అన్న శ్రీ కీర్తి శేషులు బండారి రాజిరెడ్డి కాప్రా మున్సిపల్ చైర్మన్‌గా,







ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ తొలి ఎమ్మెల్యేగా, అలాగే తిరుమల తిరుపతి దేవస్థానమ్స్ బోర్డు సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ తరఫున దీర్ఘకాలంగా సేవలందించారు. 2019లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన రేవంత్ రెడ్డి విజయం కోసం మా అన్న కీర్తి శేషులు బండారి రాజిరెడ్డి అహర్నిశలు కృషి చేశారు. 2014లో ఉప్పల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. 2023లో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బీఆర్ఎస్ పార్టీ తరఫున నాకు టికెట్ ఇచ్చారు. మా అన్న కాంగ్రెస్ పార్టీకి, ఉప్పల్ నియోజకవర్గానికి అందించిన సేవలను గుర్తించి, ఉప్పల్ నుండి నారపల్లి ఎలివేటెడ్ కారిడార్‌కు ఆయన పేరు పెట్టిన గౌరవనీయ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, అలాగే రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి మా కుటుంబ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

# నిజాంపేట్ సర్కిల్‌లో దోమల సమస్యపై ప్రజల నిరసన

## - తక్షణ చర్యలు కోరుతూ డిమాండ్




**కుత్బుల్లాపూర్ మార్చ్ 30(ప్రజా జ్యోతి )**నిజాంపేట్ సర్కిల్ పరిధిలో అంబీర్ చెరువు, తుర్కచెరువు, పాపయ్యకుంట, బాచుపల్లి పెద్ద చెరువు, పత్తికుంట, మేడికుంట ప్రాంతాల్లో గుర్రపు డెక్క (నీటి నిల్వ) అధికంగా ఉండటం వల్ల దోమల సమస్య తీవ్రంగా పెరిగిన నేపథ్యంలో, స్థానిక ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ మాట్లాడుతూ, నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని చెరువుల్లో డ్రైనేజీ నీరు కలవడం వల్ల నీటి నిల్వలు పెరిగి దోమల పెరుగుదలకు కారణమవుతున్నాయని తెలిపారు. దీనివల్ల ప్రజలు రాత్రింబవళ్ళు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదంలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, ప్రజలకు మౌలిక వసతులు కల్పించాల్సిన అధికారులు పన్నుల వసూళ్లలో చూపుతున్న శ్రద్ధను, ప్రజా సమస్యల పరిష్కారంలో చూపకపోవడం బాధాకరమని విమర్శించారు. ప్రధాన సమస్యలు: చెరువుల్లో డ్రైనేజీ నీరు కలవడంగుర్రపు డెక్కపై కెమికల్ స్ప్రే చేయకపోవడంవారానికి ఒకసారి కూడా ఫాగింగ్ నిర్వహించకపోవడం వల్ల సమస్య ఉత్పన్నమవుతున్నాను తక్షణమే సమస్య పరిష్కారానికి వారానికి కనీసం ఒకసారి దోమల నివారణ కోసం ఫాగింగ్ నిర్వహించాలి, చెరువుల్లో డ్రైనేజీ నీరు కలవకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి, గుర్రపు డెక్కపై వెంటనే కెమికల్ స్ప్రే చేయాలిఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు ఉపశమనం కల్పించాలని, లేనియెడల 15 రోజుల్లో మున్సిపల్ ఆఫీసు ముందు గుర్రపు డెక్క తో ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, శ్రీనివాస్, ఎల్ల స్వామి, చంద్రశేఖర్, శ్రీనివాస్, పాండు, రంగనాయకులు, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వట్టినాగులపల్లి కుటుంబ భూ సమస్యను రాజకీయం చేయొద్దు

- సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడి
- ఈ వ్యవహారంలో మంత్రి పొంగులేటి, వారి కుటుంబానికి సంబంధం లేదు
- కేటీఆర్, హరీష్‌రావులు ఒకవైపే విని ఆరోపణలు చేయడం తగదు
- ఈ వ్యవహారం కోర్టులో ఉంది, ఎలాంటి ఆక్రమణలు, కబ్జాలు జరగలేదు
- కోర్టులో కేసు ఉండగా గోడ కట్టడంపై అభ్యంతరం తెలిపాం
- సరిహద్దులను తేల్చితే సమస్య పరిష్కారమవుతుంది
- సరిహద్దు సమస్య తీరితే మళ్లీ కుటుంబాలు ఒక్కటవుతాయి



**సోమాజిగూడ, మార్చి30(ప్రజాజ్యోతి):** వట్టినాగులపల్లి సర్వే నెంబర్ 245 వ్యవసాయ భూమిలో జరుగుతున్న భూ వివాదానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి గానీ వారి కుటుంబానికి గాని ఎలాంటి సంబంధం లేదని సంబంధిత భూ యజమానులు పేర్కొన్నారు. రాఘవ కన్స్ట్రక్షన్స్ కు తాము ఏలాంటి డెవలప్మెంట్ అగ్రిమెంట్ చేయలేదని వట్టినాగులపల్లి యజమానులు స్పష్టం చేశారు. మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తన అధికార బలాన్ని ఉపయోగించి స్థలాన్ని కబ్జా చేయడానికి యత్నిస్తున్నారనే బిఆర్ఎస్ నాయకుల ఆరోపణలో ఏమాత్రం వాస్తవం లేదు. ఈ భూవివాదంలో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ని, రాఘవ కన్స్ట్రక్షన్స్ ని ఎందుకు లాగుతున్నారో అర్థం కావడం లేదు. మా కుటుంబానికి సంబంధించిన స్థలాల బౌండరీ ల విషయంలో మాకు వివాదం ఉంది. దీనికి సంబంధించిన విషయాలను పూర్తి ఆధారాలతో మీడియా ముందు ఉంచుతున్నాం. భూమి విలువపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. అదే భూమిని రూ. 600 కోట్లకు కేటీఆర్‌కు భేషరతుగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. నిజంగా విలువ ఉంటే కొనుగోలు చేయడానికి సిద్ధమా అని సంబంధిత భూ యజమానులు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో వట్టి నాగులపల్లి భూవ్యవహారంపై సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అవినవ్ షా, ?సుధీర్ కుమార్ షా, ?అక్షయ్ షా, న్యూజెన్ డెవెలపర్స్ ఎండీ సిద్దార్థ్ గాదె పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినవ్ షా, భూ యజమాని రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం వట్టినాగులపల్లిలోని సర్వే నెంబర్ 259లో తనకు ఒక ఎకరం భూమి ఉందని, సతీష్ షా తనకు తండ్రి సమానులని అవినవ్ షా పేర్కొన్నారు. గత పదేళ్లుగా ఆయన సలహాతోనే పని చేస్తున్నానని, భూమిని డెవలప్‌మెంట్‌కు ఇచ్చే ముందు కూడా ఆయనను సంప్రదించానని తెలిపారు. ఇది కేవలం కుటుంబ వివాదమని, దీనిని ఎందుకు రాజకీయం చేస్తున్నారో అర్థం కావడం లేదని అవినవ్ షా ఆవేదన వ్యక్తం చేశారు. హరీశ్ రావు, కేటీఆర్ లు కేవలం ఒకవైపే కాకుండా తమ వాదన కూడా వినాలని కోరారు. 2020 నుంచి తాను భూ సర్వే చేయిస్తున్నానని, హైకోర్టు ఆదేశాల ప్రకారం సబ్ డివిజన్, డిమార్కేషన్ జరగాలని కోరుతున్నట్లు తెలిపారు. భువన్ యాప్ ద్వారా వివరాలు సరిచూసుకోవచ్చని, సర్వే చేయించి ఎవరి భూమి వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. సతీష్ షా ఆస్తిలో అక్రమ రోడ్డు నిర్మించారని, తాను ఆయనను బెదిరించానన్నది అబద్ధమని అన్నారు. కేసీఆర్ లేదా రేవంత్ రెడ్డి ఎవరిని పిలిచినా సరే, భూ సర్వే చేయించి నిజానిజాలు తేల్చాలని, అనవసరంగా కుటుంబంలో చీలికలు తీసుకురావద్దని ఆయన కోరారు.

**- అక్షయ్ షా, భూయజమాని :**

- వ్యవస్థలను నిష్పక్షపాతంగా సర్వే చేయనివ్వాలని, ఇది పూర్తిగా కుటుంబ వివాదమని అక్షయ్ షా స్పష్టం చేశారు. రాజకీయ ప్రమేయం వద్దని తాము గతంలోనే కోరామని గుర్తు చేశారు. హరీశ్ రావు, కేటీఆర్ పట్ల గౌరవం ఉన్నప్పటికీ, వారు సతీష్ వైపు నిలిచి ఏకప క్షంగా వ్యవహరించడం సరికాదని అభిప్రాయపడ్డారు. తాము కేవలం సర్వే చేయించమని మాత్రమే కోరుతున్నామని, ఇందులో రాజకీయం ఎందుకని ప్రశ్నించారు. సరిహద్దులను తేల్చి ఎవరి భూమి వారికి అప్పగిస్తే సమస్య పరిష్కారమవుతుందని ఆయన పేర్కొన్నారు.

**- సుధీర్ కుమార్ షా, భూయజమాని :**

- వట్టినాగులపల్లి భూమి తమ కుటుంబానికి చెందినదని, 1969 నుంచి ఈ ఆస్తి కుటుంబం మధ్యనే ఉందని సుధీర్ కుమార్ షా వివరించారు. అన్నదమ్ముల మధ్య భూమి పంపకాల్లో కొంచెం తక్కువ, ఎక్కువ ఉండటం సహజమని, ఏడీ లేదా శాటిలైట్ సర్వే ద్వారా సరిహద్దులు తేలితే వివాదం ముగుస్తుందని పేర్కొన్నారు. సర్వే నెంబర్లు 259, 245, 262 లలో సర్వే చేయిస్తే, ఎక్కువ ఉన్న వారు వదులుకుంటారని, తక్కువ ఉన్న వారు తీసుకుంటారని తెలిపారు. తమ లక్ష్యం ఒక్కటేనని, భూమిని స్పష్టం చేసుకొని డెవలపర్‌కు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు.

**- సిద్ధార్థ గాదె, న్యూజెన్ కంపెనీ మేనేజింగ్ పార్టనర్ :**

-కేటీఆర్, హరీశ్‌రావు వంటి నాయకులు ఏకపక్షంగా మాట్లాడటం సరికాదని సిద్ధార్థ గాదె అన్నారు. తాము కేవలం డెవలపర్స్ మాత్రమేనని, భూ యజమానులు ఇచ్చిన భూమిపై ప్రాజెక్ట్ చేస్తామని స్పష్టం చేశారు. షా కుటుంబ వివాదంతో తమకేం సంబంధమని రాజకీయ నేతలను ప్రశ్నించారు. తమ సంస్థలో పొంగులేటి హర్ష ఒక పార్టనర్ మాత్రమేనని, రాజకీయంగా ఆయనను లేదా మంత్రి పొంగులేటిని టార్గెట్ చేయడం వల్ల వారు ఎంత ఇబ్బంది పడుతున్నారో తెలియదు కానీ.. తప్పుడు ప్రచారం వల్ల కంపెనీ ఇమేజ్ దెబ్బతినడంతో పాటు తమ ఉద్యోగులు, భాగస్వాములు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పేరును అనవసరంగా వివాదంలోకి లాగుతున్నారన్నారు. కాంట్రాక్ట్ తీసుకున్నది న్యూజెన్ కంపెనీ అని స్పష్టం చేశారు. కేటీఆర్ భూమి విలువ రూ. 1200 కోట్లు అని చెబుతున్న వారు, అవినవ్ షా కు రూ. 600 కోట్లు ఇస్తే అగ్రిమెంట్ క్యాన్సిల్ చేసుకుంటామని అన్నారని వెల్లడించారు. వివాదం కోర్టులో ఉండగా సతీష్ షా గోడ కట్టడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. కేటీఆర్ ఈ విషయాన్ని ప్రజాకోర్టులో పెట్టారు కాబట్టి, ఇరుపక్షాల వాదనలు విని ఆయనే జడ్జ్ చేయాలని, రాజకీయ ఎజెండాతో ఇతరులను ఇబ్బంది పెట్టవద్దని కోరారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**తలకొండపల్లి మార్చి 30 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09వ సంవత్సరంలో చదివిన విద్యార్థులు సోమవారం మండల కేంద్రంలోని ప్రవేటు ఫంక్షన్ హాల్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థి దశలోని అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేస్కుంటూ ఆటపాటలతో సంతోషంగా గడిపారు. విద్యార్థులు తమకు విద్యాభ్యాసం అందించిన ఉపాధ్యాయులు జ్యోతి రాణి, శారదా, వసుంధర, ఆంజనేయులను శాల ువాతో సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికీ కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జుల మహే ష్, రవ్య, రంగనాథ్, కిరణ్, తరుణ్, శ్రీను, నరేష్, దాసరి శేఖర్, రవిశ ంకర్ , అంబికా, కృష్ణవేణి, స్వాతి, కల్పన శోభ, జయమ్మ తదితరులు ఉన్నారు.



# ఏరో ఎలైట్ ఏవియేషన్ ఎక్స్‌పో 2026 విజయవంతం

- ఎక్స్‌పో లో పాల్గొన్న విమానయాన, చార్టర్, శిక్షణా సంస్థలు,
- అవకాశాలను బలోపేతం చేసే లక్ష్యంతో సాగిన ఎక్స్‌పో



**సోమాజిగూడ, మార్చి30(ప్రజాజ్యోతి)** వెఫర్ స్కై గ్లోబల్ ఏవియేషన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏరో ఎలైట్ ఏవియేషన్ ఎక్స్‌పో 2026 విజయవంతంగా ముగిసిందని అకాడమీ సీఓఓ రైహన్ రేసక్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వివిధ ఏవియేషన్ సంస్థల ప్రతినిధులు మారియో సాంటోస్, అరవింద్ తప్లియాల్, మూస, దనంజయ, రిహబ్, సుభాషిణి, జాన్ ఫూరీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కరోజు పాటు జరిగిన ఈ ఎక్స్‌పోలో విమానయాన సంస్థలు, చార్టర్ కంపనీలు, విమానయాన శిక్షణా సంస్థలు, కీలక పరిశ్రమ భాగస్వామ్యులతో సహా మొత్తం 750 మంది పాల్గొన్నారని తెలిపారు. ఈ ఎక్స్పో లో పరిశ్రమల సహకారాలు, విమానయాన రంగంలో వృత్తి మార్గాలను, ఔత్సాహిక నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను బలోపేతం చేసే లక్ష్యంతో ఎక్స్‌పో సాగిందన్నారు. విమానయాన పరిశ్రమలో ప్రతిభకు కొరత లేదు కాని అవగాహనా లోపం ఉందని, విద్యార్థులు పరిశ్రమల్లోని ప్రముఖులతో నేరుగా అనుసంధానం అయి వారి సందేహాలు నివృత్తి చేసుకునేందుకు ఎక్స్‌పో ఎంతో ఉపయోగపడిందన్నారు. విమానయాన రంగంలో ఉన్న అవకాశాల గురించి వారు సంస్థ ప్రతినిధులు వివరించారు.

# విద్యుత్ ఆర్టిసన్ల ఆందోళన ఉధృతం..

## - ఏప్రిల్ 8 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపు

## -- ప్రభుత్వంపై జాక్ నేతల హెచ్చరిక..




**కాప్రా, మార్చి 30 (ప్రజా జ్యోతి)** తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం దక్షిణ మండల విద్యుత్ పంపిణీ సంస్థ (ం+ూాణజూ) ఆర్టిసన్ కార్మికులు చేపట్టిన ఆందోళన రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. రాష్ట్రవ్యాప్త నిరసనల్లో భాగంగా సోమవారం సైనిక్ పురి డివిజన్ కార్యాలయాల ఎదుట కార్మికులు రెండో విడత భారీ ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం, యాజమాన్యం తమ సమస్యల పరిష్కారంపై చూపుతున్న నిర్లక్ష్య వైఖరిపై కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుత నిరసనలకు స్పందన లేకపోవడంతో, పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని నిర్ణయించినట్లు ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాక్ నాయకులు తెలిపారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లపై మిశ్రమ స్పందన

గ్రామీణ బడులపై ప్రభావం ఉంటుందనే ఆందోళన -- సోడి అభిప్రాయం..




**కాప్రా, మార్చి 30 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన పబ్లిక్ స్కూల్‌ల ఏర్పాటుపై పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ పథకం ద్వారా నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందనే ఆశ ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న ప్రభుత్వ పాఠశాలలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ బడుల మూసివేతపై ఆందోళనతక్కువ విద్యార్థులు ఉన్న చిన్న పాఠశాలలను పెద్ద పాఠశాలల్లో విలీనం చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో బడులు మూతపడే ప్రమాదం ఉందని సోడి అన్నారు. దీని కారణంగా విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం, వారి చదువుపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశముందని తెలిపారు.

## ఘనంగా హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**- సోమాజిగూడ లోని ది పార్క్‌లో నిర్వహణ**



**సోమాజిగూడ,మార్చి30(ప్రజాజ్యోతి) :** సికింద్రాబాద్ లోని వెస్లీ బాయ్స్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంను హైస్కూల్ రీయూనియన్ 2026 పేరుతో సోమాజిగూడ లోని ది పార్క్‌లో ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేడుకలో 1971 నుంచి 1973 మధ్య చదువుకున్న వారు 70 మందికి పైగా పూర్వ విద్యార్థులు కలుసుకున్నారని తెలిపారు. ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరిస్తూ అప్పటి జ్ఞాపకాలను,అప్పుడు చేసిన అల్లరి, తుంటరి తదితర విషయాలను గుర్తు చేసుకున్నారన్నారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చించారన్నారు. ప్రతీ సంవత్సరం కలుసుకోవాలని తీర్మానించారన్నారు. అలాగే సామాజిక బాధ్యతగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎస్. జగ్మోహన్ సింగ్,కిశోర్ కటారా తెలిపారు. కొంతమంది 55 సంవత్సరాల తరువాత కలుసుకోవడం చాల సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

## నీటి గుంతలో గుర్తు తెలియని మృతదేహం

**చేవెళ్ల మార్చి 30(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని హస్తపూర్ గ్రామ పరిధిలోని ఒక నీటి గుంతలో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభించడం స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదే హాన్ని బయటకు తీశారు. మృతుడి మెడలో ఎరుపు రంగు దారంతో రుద్రాక్ష ఉండగా, నడుము వద్ద నలుపు రంగు మొలతాడు ఉన్నట్లు గుర్తించారు. ఎడమ కాలుకు నలుపు దారం, కుడి చేతికి ఎరుపు దారం కట్టబడి ఉంది. కుడి చేతిపై పచ్చబొట్టు ఉండగా, నీటిలో నానిపోవడంతో దానిపై ఉన్న వివరాలు స్పష్టంగా గుర్తించలేకపోయారు. ఈ ఘటనపై హస్తపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని, ఎవరైనా గుర్తిస్తే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరుతున్నారు.



## గ్రామాన్ని శుభ్రంగా ఉంచడం అందరి బాధ్యత

**- సర్పంచ్ చెవుల నిర్మల నర్సింలు**



**చేవెళ్ల మార్చి 30(ప్రజా జ్యోతి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మండలంలోని గొల్లగూడ గ్రామంలో శుభ్రత కార్యక్రమం చేపట్టారు. గ్రామ రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ చెవుల నిర్మల నర్సింలు మాట్లాడుతూ.. గ్రామాన్ని శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ ఇంజమూరి రాజేందర్‌తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు తీరిన రైతు భూ సమస్య పరిష్కారం

**- రైతు నిర్విరామ కృషే నేడు భూ సమస్య పరిష్కారం**

**- ఆనందం వ్యక్తం చేసిన రైతు పెద్దూరి నరసింహ**



**తలకొండపల్లి మార్చి30 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో పెద్దూరు నరసింహ అనే రైతుకు గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 180 /28 నందు గల అసైన్డ్ భూమి తన తల్లి పేరు నుండి తన పేరు మీదికి విరాసత్ కావాల్సింది ఉండగా దాదాపు 15 నుంచి 20 సంవత్సరాలుగా ఆ సమస్య ప్రొహిబిషన్లో పడి విరాసత్ కాలేకపోంతి. అంతేకాకుండా భూమి యొక్క స్వభావం ఆన్లైన్లో లావణ్య పట్టాకు బదులుగా పట్టా భూమి పడి ఇంకా అనేక చిక్కుముడుల కారణంగా తన భూమి సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. కాగా గత నాలుగు నెలలుగా ఈ సమస్య పరిష్కారమే లక్ష్యంగా శ్రీకాంత్ గౌడ్ నిర్విరామంగా పలుమార్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్,జేసీ,ఆర్డీఓ,ఎమ్ఆర్ఓ,డీటి లను సంప్రదించి రైతు యొక్క కుమారుడు మల్లేష్‌గౌడ్ ని వెంటపెట్టుకొని కలిసి మాట్లాడి సమస్యని పరిష్కరించడానికి కృషి చేయడం జరిగింది. చాలా కాలంగా పరిష్కారం కానీ సమస్య ఎట్టకేలకు పరిష్కారమై పట్టా పాస్ బుక్ మరియు ప్రోసిడింగ్ తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రమేష్,డిటి సంతోష్ చేతుల మీదుగా సోమవారం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రైతు కుటుంబ సభ్యులు హర్షంచేశారు. శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి సహకరించినటువంటి రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రైతు సమస్య పరిష్కారమైనందుకు తన సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామంలోని రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో తన శక్తి మేరా నిష్పక్షపాతంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్ కుమార్,డీటి సంతోష్,ఆర్ఐ శ్రవణ్ కుమార్,జూలపల్లి జిపిఓ నరసింహ,లక్ష్మణ్, సెక్రటరీ మహేష్,గణేష్,శ్రీకాంత్ గౌడ్ తో పాటు రైతు పెద్దూరి నరసింహ,మల్లేష్ పాల్గొనడం జరిగింది.

## మాదాయిపల్లిలో ఘనంగా ముదిరాజ్ భవన ప్రారంభోత్సవ వేడుకలు

**- హాజరైన మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి,మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్.**



**తలకొండపల్లి మార్చి30 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయిపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ముదిరాజు భవన ప్రారంభోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్,షాద్ నగర్ బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు అందె బాబయ్యా,జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ సతీమణిలు హాజరై గ్రామ సర్పంచ్ గూల సుధాకర్‌తో కలిసి ముదిరాజ్ భవనాన్ని ప్రారంబించారు. అనంతరం సర్పంచ్ అతిథులును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు రవి గౌడ్,ముదిరాజు సంఘం మండల అధ్యక్షుడు పల్లెమోని సుదర్శన్,వెల్జాల్ సర్పంచ్ వారనాసి రాములమ్మ,మాజీ సర్పంచ్ బయ్య రామస్వామి,బయ్య ఇస్తారి,జిల్లా మాజీ కో ఆప్షన్ మెంబర్ ముజీబుర్ రహెమాన్,మాజీ సర్పంచ్ బక్కి కుమార్ నాయకులు శానమోని పాండు,శేఖర్

# అలియాబాద్ మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ రూ. 10కోట్లు




**శామీర్ పేట్, మార్చి 30,(ప్రజాజ్యోతి)** అలియాబాద్ మున్సిపాలిటీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 10కోట్లతో బడ్జెట్ అంచనాలు రూపొందించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ కంటం శిరీష కృష్ణా రెడ్డి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ కంటం శిరీష కృష్ణా రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి, ప్రజల కనీస సౌకర్యాల కల్పన, మౌలిక వసతుల మెరుగుకు పురపాలిక ఆదాయ వనరులను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. దశలవారీగా పురపాలిక అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని కోరారు. సుమారు రూ. 10 కోట్ల అంచనాతో రూపొందించిన బడ్జెట్ ను సభ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. మున్సిపాలిటీకి ఇంటి పన్నులు, భవన అనుమతులు, లే అవుట్ ఫీజులు ద్వారా రూ. 10.20 కోట్ల ఆదాయం లభిస్తుందని అంచనా వేశారు. వ్యయంగా సిబ్బంది వేతనాలు, శానిటేషన్, కరెంట్ ఛార్జీలు, గ్రీన్ బడ్జెట్, నిర్వహణ పనులు, అభివృద్ధి పనులకు కలిపి రూ. 9.62 కోట్లు కేటాయించారు. సిమెంట్ రోడ్లు, అండర్గ్రౌండ్ డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. మొత్తం బడ్జెట్లో రూ. 58 లక్షలు మిగులు నిల్వగా ఉంటాయని వెల్లడించారు. ఈ సమావేశంలో కమిషనర్ చంద్రశేఖర్, వైస్ చైర్మన్ కన్ రెడ్డి మాలతి, కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**-ఎస్సి కాలనీలొ సిసి రోడ్డును ప్రారంభించిన సర్పంచ సృజన**

**-రూ 68 లక్షల అభివృద్ధి పనులు చేశాం**

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగప్ప**





**తాండూరు మార్చ్ 30 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ జన్నే సృజన, మండల పార్టీ అధ్యక్షుడు జెన్ నాగప్ప ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామంలో అతి తక్కువ కాలంలోనే సుమారు రూ 68 లక్షల అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. గ్రామంలో దశలవారీగా అభివృద్ధి పనులు చేయడం కోసం ప్రణాళిక సిద్ధం చేశామని గుర్తు చేశారు. గ్రామంలోని అన్ని వార్డులలో సీసీ రోడ్లతో పాటు సైడ్ డ్రైనేజీ కాలువలు, మంచినీటి సౌకర్యాలు కల్పించడం కోసం నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజు రెడ్డి,ఆర్ మహేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మల్ రెడ్డి, వెంకటేష్,పలువురు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి

**౦-మైనర్లు వాహనాలు నడపొద్దు**

**-సైబర్ నేరగాలతో జాగ్రత్త ఉండాలి**

**-ఆర్ వై ఎలవై కార్యక్రమంలో పాల్గొన్న**

**ఎస్ఐ శ్రీశైలం యాదవ్**

**బషీరాబాద్ మార్చి 30 ప్రజా జ్యోతి**

ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు ఎలిమెంట్ ధరించాలని మైనారులకు వానాలు ఇవ్వద్దు సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త అవసరమని ఎస్ఐ శ్రీశైలం యాదవ్ అన్నారు. బషీరాబాద్ గర్ల్స్ హై స్కూల్లో సోమవారం ఎల్ వై ఆర్ వై కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో ఎస్సై మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ఎస్సై పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఎలిమెంట్ ధరించాలి ఇది ప్రాణాలను రక్షించే ముఖ్యమైన సాధనమని మీ కుటుంబ సభ్యులకు ఇతరులకు తెలియజేయాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని తల్లిదండ్రులకు కూడా దీనిపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ట్రాఫిక్



నిబంధనలను పాటించడం ప్రతి పౌరుడు బాధ్యత అని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరలు రోజురోజుకు పెరుగుతున్నాయి ఈ నేపథంలో అపరిచితుల కాల్స్ సందేశాలు లింకులకు స్పందించకూడదని సూచించారు. వ్యక్తిగత వివరాలు బ్యాంకు సమాచారం ఎవరితోని పంచుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హీర్యా నాయక్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే ప్రభుత్వ లక్ష్యం

**-డ్రంక్ అండ్ డ్రైవ్ తో ఏడాదికి 1 లక్ష 50 వేల ప్రాణాలు పోతున్నాయి**

**-99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యంగా ముందుకు**

**-పోలీసు యంత్రాంగం కృషి అభినందనీయం**

**-ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేరుస్తాం**

**-జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**--జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా**







తాండూర్ మార్చి 30 ప్రజా జ్యోతి :– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీసు శాఖ చేపట్టిన అవగాహన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి గుర్తు చేశారు. తాండూరు మండలం కరన్ కోట్ గ్రామ శివారులోని సిసిఐ సిమెంట్ కర్మాగారం క్వార్టర్స్ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పి స్నేహమేహ్రా, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, స్థానిక సర్పంచ్ రాజకుమార్ ముఖ్య అతిథులుగా ఆజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక కంపెనీ ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చిన్నపాటి నిర్లక్ష్యంతో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి ఏడాదికి లక్ష యాభై వేల విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు నివారించడం కోసం అనేక అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసిందని చెప్పారు.

99 రోజుల పాటు నిర్వహించే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలులో భాగంగా కార్యక్రమంలో భాగంగా సిసిఐ కమ్యూనిటీ హాల్లో "అరైవ్ అలైవ్" కార్యక్రమంతో ప్రజలను చైతన్య పరచడం జరిగిందన్నారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల నిర్మూలనతోపాటు రోడ్డు భద్రతపై అవగాహన ప్రజలకు అవగాహన కల్పించడం సంతోషకరమన్నారు. అదేవిదంగా ఎంతోమంది ప్రజలు కంటి సమస్యతో బాధపడుతున్న వారికీ ఉపయోగపడేలా ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారని, ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతినెల రోడ్డు భద్రతపై పోలీస్ శాఖ సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మత్తు పదార్థాలను సేవించి వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదాల భారీనా పడుతున్నారని చెప్పారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రజలు ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన కల్పిస్తూ, కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, పోలీస్ శాఖ అధికారులు ప్రజా ప్రయోజనాల కోసం తమ సహకారాలు అందించాలని కోరారు. గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వడంపై సీసీఐ యాజమాన్యాన్ని కలెక్టర్ అభినందించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్థానిక ప్రజా ప్రతినిధులకు సూచించారు . యువత భవిష్యత్తు నాశనం కాకుండా మంచి సమాజ నిర్మాణానికి అందరి సహకారం అవసరమన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అన్నారు. ముఖ్యంగా వాహనం నడిపే సమయంలో స్పష్టమైన కంటి చూపు ఉండటం అత్యంత అవసరమని చెప్పారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ మార్గదర్శకత్వంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమం మూడవ విడతలో భాగంగా జిల్లావ్యాప్తంగా పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులు ప్రజలకు, వాహనదారులకు కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టిలోపాలు ఉన్నవారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్, సీసీఐ జనరల్ మేనేజర్ సరోజ, పోలీస్, సిసిఐ అధికారులు పాల్గొన్నారు.

## సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన చీఫ్ విప్ పట్నంహేందర్ రెడ్డి : సత్యనారాయణ రెడ్డి





**బషీరాబాద్ మార్చి 30 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం జీవన్గి మాజీ సర్పంచ్ కోటపు నవనీత సుదర్శన్ రెడ్డి అనారోగ్యంతో దిల్ సిక్ నగర్ శ్రీహిత హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కిడ్నీ మరియు జాండిల్స్ సమస్యలతో ఆయన ఆసుపత్రిలో చేరినట్లు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి తమ్ముడు సత్యనారాయణ రెడ్డి, ఆసుపత్రికి వెళ్లి సుదర్శన్ రెడ్డిని పరామర్శించి, అక్కడున్న వైద్యుడు డాక్టర్ శ్రీకాంత్ ను కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాల్ అడిగి తెలుసుకున్నారు. సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, మేమున్నామంటూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాణిక్ రెడ్డి, రాజా వర్ధన్ రెడ్డి, హాస్పిటల్స్ సిబ్బంది ఏలియా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్. లను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు



**మోమిన్ పెట్ మార్చి30 మార్చి 30 ప్రజా జ్యోతి)** అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్. లను ముందస్తు అరెస్టు చేశామని ఎస్సై భరత్ భూషణ్ తెలిపారు సోమవారం మండల పరిధిలోని దుర్గం చెరువు మొరంగ పల్లి ఇబ్రా చిట్టెంపల్లి మల్లారెడ్డిగూడెం మాజీ సర్పంచ్లు లు హరి శంకర్. పి. శ్రీనివాస్ రెడ్డి రాజశేఖర్ కాశీరామ్ లను ముందుస్తూ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామంలో చేసిన పనులు పాత పెండింగ్ బిల్లులు చెల్లించాలని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొంటున్నామన్నారు రాష్ట్ర ప్రభుత్వం మాకు రావాల్సిన పాత పెండింగ్ బిల్లులు చెల్లించమంటే పోలీసులచేఅరెస్టు చేయడం సమంజసం కాదన్నారు